తెలంగాణ పేపర్

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సంపుటి: 13 సంచిక : 271 | సంపాదకులు : నస్రీన్ ఖాన్ | శుక్రవారం, ఆగస్టు 21, 2026 | పేజీలు : 8 వెల : రూ. 2/-

సదరన్ కౌన్సిల్ భేటీ.. హాజరైన సీఎంలు చంద్రబాబు, విజయ్

చెన్నై: కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో తమిళనాడులోని మామల్లపురం (మహాబలిపురం)లో దక్షిణ మండలి (సదరన్ కౌన్సిల్) సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక సీఎం డీకే శివకుమార్, కేరళ సీఎం సతీశన్, తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మిగిలిన ముఖ్యమంత్రులు కలుసుకున్నారు.

దీనికి సంబంధించిన ఫొటోలను ఏపీ సీఎం కార్యాలయం 'ఎక్స్'లో పోస్ట్ చేసింది. ఈ సమావేశంలో దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కీలక అంశాలు, కేటాయింపులు, ఇతర అంశాలపై చర్చించారు. ప్రధానంగా నీట్ వివాదం, కావేరి జలాలు, నియోజకవర్గాల పునర్విభజనపై తమ అభ్యంతరాలను దక్షిణాది రాష్ట్రాల సీఎంలు అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లారు.

31వ దక్షిణాది రాష్ట్రాల మండలి సమావేశంలో పాల్గొన్న ఉపముఖ్యమంత్రి భట్టి

మహాబలిపురం, ఆగస్టు 20సమస్యల పరిష్కారమే అసలైన సమాఖ్యవాదం!???దక్షిణాది అభివృద్ధి చెందితేనే.. దేశాభివృద్ధి పరుగులు తీస్తుందనిఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ??కాళేశ్వరం, పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని,32వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ??కేంద్ర?రాష్ట్రాల మధ్య ఉన్న సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించడంతో పాటు తీసుకున్న నిర్ణయాలను వేగంగా అమలు చేయడమే సహకార సమాఖ్యవాద స్ఫూర్తి అని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. భిన్నమైన ప్రయోజనాలు ఎదురైనప్పుడు కూడా న్యాయబద్ధమైన పరిష్కారాన్ని కనుగొనగలగడమే సమాఖ్య వ్యవస్థకు అసలైన పరీక్ష అని ఆయన పేర్కొన్నారు.?మహాబలిపురంలో జరిగిన 31వ దక్షిణ ప్రాంతీయ మండలి సమావేశంలో ఆయన తెలంగాణ వైఖరిని స్పష్టంగా వెల్లడించారు. కేంద్ర హోం శాఖ మంత్రి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కర్నాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్, కేరళం ముఖ్యమంత్రి వీడీ సతీషన్, తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ఇతర కీలక నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాబలిపురంలోని చారిత్రక కట్టడాలను ప్రస్తావించారు. బలమైన నిర్మాణానికి ప్రతి భాగం ఒకేలా ఉండాల్సిన అవసరం లేదని, ప్రతి భాగం తన వంతు భారాన్ని మోయాల్సి ఉంటుందని అన్నారు. భారత సమాఖ్య వ్యవస్థ కూడా ఇదే స్ఫూర్తితో పనిచేయాలని పేర్కొన్నారు. భిన్నమైన ప్రయోజనాలను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా, సమర్థవంతంగా



సమన్వయం చేయగల సంస్థలు ఉండటమే నిజమైన సమాఖ్యవాదమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.??పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగాలు, ప్రతిభ కోసం రాష్ట్రాల మధ్య పోటీ సహజమేనని ఆయన చెప్పుకొచ్చారు. నదులు, విద్యుత్ గ్రిడ్లు, కార్మికులు, వ్యాపారాలకు రాష్ట్ర సరిహద్దులు అడ్డంకులు కావని డిప్యూటీ సీఎం చెప్పారు. సమస్యలు రాష్ట్ర సరిహద్దులను ప్రభుత్వ ఫైళ్ల కంటే వేగంగా దాటుతాయి భట్టి చమత్కరించారు. ఈ పరస్పర ఆధారిత పరిస్థితుల నేపథ్యంలో దక్షిణ ప్రాంతీయ మండలి వంటి సంస్థల ప్రాధాన్యత మరింత పెరుగుతోందన్నారు. నిబంధనలు స్పష్టంగా ఉండడంతో పాటుగా అన్ని రాష్ట్రాలకు ఒకే నిబంధనలు వర్తించాలని తెలంగాణ కోరుకుంటోందని తెలిపారు.కృష్ణా జలాల విషయంలో తెలంగాణ చాలా స్పష్టంగా ఉందని చెప్పారు. ఇప్పటికే ఏర్పాటైన చట్టపరమైన వ్యవస్థల ప్రకారం రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన వాటాను తెలంగాణ కచ్చితంగా కోరుకుంటోందని చెప్పారు. దిగువ రాష్ట్రాల హక్కులకు భంగం కలిగించే ఏకపక్ష చర్యలను అడ్డుకోవాలని, కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని అన్ని రాష్ట్రాలకు ఒకే సూత్రాలను వర్తింపజేయాలని ఆయన చెప్పారు.? తెలంగాణ?ఆంధ్రప్రదేశ్ మధ్య కృష్ణా జలాల కేటాయింపు అంశం ప్రస్తుతం కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్?ఎఎ పరిధిలో ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టపరమైన ప్రక్రియ ద్వారా త్వరగా సమస్యకు పరిష్కారం కనుగొనాలని ఆయన చెప్పారు. ??మిగులు జలాలపై దిగువ రాష్ట్రంగా తెలంగాణకు ఉన్న హక్కులను దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ మండలి సమావేశంలో భట్టి విక్రమార్క మరోసారి స్పష్టంగా చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి, నక్కలగండి ఎత్తిపోతల పథకాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను పరిరక్షించాలని చెప్పారు. కాళేశ్వరం, పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకాలకు కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని కోరారు. కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు కొనసాగుతున్నాయని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత?చేవెళ్ల ప్రాజెక్టును పునరుద్ధరించే చర్యలు కూడా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. పాలమూరు?రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మిగిలిన పనులను పూర్తి చేసి ప్రాజెక్టును పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి కేంద్రం సహకరించాలన్నారు. ??ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం?2014 అమల్లోకి వచ్చి 12 ఏళ్లు గడిచినా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అనేక అంశాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా తుది పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. పరిష్కారం అంటే అంతులేని ఉత్తర ప్రత్యుత్తరాలు కొనసాగించడం కాదని, సంవత్సరాలకు కొత్త అర్థాలు, వివరణలు ఇవ్వడం కూడా కాదని ఆయన వ్యాఖ్యానించారు. పెండింగ్ అంశాలు ఇకపై తుది నిర్ణయాలు, సమర్థవంతమైన అమలు దిశగా సాగాలని తెలంగాణ కోరుకుంటోందన్నారు.

'వందేమాతరాన్ని విడగొట్టి.. దేశ విభజనకు పునాది వేసి': కాంగ్రెస్‌పై అమిత్ షా ధ్వజం



జాతీయ గేయం 'వందేమాతరం'ను పూర్తిగా ఆలపించే విషయంలో భాజపా-కాంగ్రెస్ మధ్య మొదలైన వివాదం మరింత ముదురుతోంది. ఈ గేయాన్ని పూర్తిగా పాడబోమంటూ కాంగ్రెస్ చేసిన ప్రకటనపై భాజపా నేతలు మండిపడుతున్నారు. తాజాగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆ పార్టీ అవమానిస్తోందని దుయ్యబట్టారు. వారి బుజ్జగింపు రాజకీయ విధానాలకు ఇది నిదర్శనమని విమర్శించారు.

"కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ నిన్న అనూహ్యమైన, దేశ వ్యతిరేక నిర్ణయం తీసుకుంది. వందేమాతరం రెండు చరణాలే పాడుతామని తెలిపింది. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ నేనో విషయం గుర్తుచేయాలనుకుంటున్నా..! 1937లో ముస్లింలను బుజ్జగించడం కోసం.. వందేమాతర గేయాన్ని రెండుగా విడగొట్టి దేశ విభజనకు పునాది వేసింది. నాటి నుంచే ద్విజాతి సిద్ధాంతం బలపడి.. చివరకు దేశ విభజన జరిగి పాకిస్థాన్ ఉద్భవించింది" అని అమిత్ షా వెల్లడించారు.

"కాంగ్రెస్ చేసిన ఆ చారిత్రక తప్పిదాన్ని ఇప్పుడు మోదీ సర్కారు సరిదిద్దింది. వందేమాతర గేయాన్ని పూర్తిగా ఆలపించడం ద్వారా జాతీయ సమైక్యతను బలోపేతం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది. అంతేకాదు.. అన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో ఈ గేయాన్ని పూర్తిగా పాడలన్న మా నిర్ణయం చట్టబద్ధం కూడా..! కానీ, కాంగ్రెస్ దాన్ని విస్మరించింది. ఈ విషయంలో ఆ పార్టీ వైఖరి.. వారి అతివాద బుజ్జగింపు రాజకీయ విధానాన్ని ధ్రువీకరిస్తోంది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వారు.. వందేమాతర గేయ రచయితతో పాటు.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎంతోమంది అమరవీరులను అవమానిస్తున్నారు" అని కేంద్రమంత్రి ధ్వజమెత్తారు.

"ఒకసారి వందేమాతరాన్ని రెండుగా విడగొట్టినందుకు ఎంత తీవ్రమైన పర్యవసానాలు ఎదుర్కొన్నామో మనందరికీ తెలుసు. ఇప్పుడు మరోసారి ఆ తప్పు జరగకుండా చూద్దాం. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ నిర్ణయాన్ని యావత్ దేశం ముక్తకంఠంతో వ్యతిరేకించాలి. బుజ్జగింపు రాజకీయాలు ఇక పనిచేయవు అని మనమంతా చాటిచెప్పాలి" అని అమిత్ షా పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

బుధవారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో 'వందేమాతరం' గేయంపై కాంగ్రెస్ తమ దృఢ వైఖరిని ప్రకటించిన సంగతి తెలిసిందే. స్వాతంత్ర్యోద్యమ సమయంలో 1937లో తమ పార్టీ తీర్మానానికి ఇప్పటికీ కట్టుబడి ఉన్నామని, వందేమాతర గేయం తొలి రెండు చరణాలను మాత్రమే పాడుతామని స్పష్టం చేసింది.

జిల్లా ఇంచార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్

నిజామాబాద్, ఆగస్టు 19 : నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి డి.అనసూయ సీతక్కను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. వారితో కొద్దిసేపు భేటీ అయ్యి వలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ వెంట



నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

తెలంగాణలో సెక్షన్ 22ఏ పై రాహుల్‌కు హరీశ్ లేఖ.. కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్ర విమర్శలు



హైదరాబాద్, ఆగస్టు 20: తెలంగాణలో సెక్షన్ 22ం దుర్వినియోగం అవుతోందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ రాశారు. రెవెన్యూ శాఖలో అడ్డగోలు అవినీతి జరుగుతోందని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటోన్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంత్రివర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సెక్షన్ 22ం అనేది నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ ఆపడానికి తెచ్చిన చట్టమని.. ప్రైవేటు ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టించి వసూళ్లకు పాల్పడటానికి కాదని వెల్లడించారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ అనుమతులున్న వేలాది ప్రైవేటు ఆస్తులను ఏకపక్షంగా 22ం జాబితాలో పెడుతూ వేధింపులకు గురిచేస్తున్నారన్నారు.రెవెన్యూ శాఖలో 30 శాతం వసూళ్ల రాకెట్ నడుస్తోందని, నిషేధిత జాబితా నుంచి ఆస్తులు తొలగించుకోవడానికి దళారులు మార్కెట్ విలువలో ఏకంగా 30% కమీషన్లు డిమాండ్ చేస్తున్నారంటూ హరీశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. యాదాద్రి జిల్లాలో 40వేల ఎకరాలను 22ం లో పెట్టారని నాలుగు నెలల క్రితమే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా చెప్పినా.. సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఓఆర్ఆర్ చుట్టుపక్కల భూములపై వివాదాలు సృష్టించి.. రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలని యజమానులపై తీవ్ర ఒత్తిడి తీసుకొస్తున్నారన్నారు. రెవెన్యూ శాఖలో ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ఇంత కుంభకోణం జరుగుతున్నా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు.

ప్రజలు పూర్తిగా భయాందోళనలో : ఎంపి లక్ష్మణ్

హైదరాబాద్: కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పేదలను ఇబ్బంది పెడుతున్నారని బిజెపి ఎంపి లక్ష్మణ్ ఆరోపించారు. ధరణిని బంగాళాఖాతంలో పడేసి పేదల భూములు కాపాడతామని గతంలో సిఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కోటి ఎకరాలకు పైగా భూములను నిషేధిత జాబితాలో పెట్టారని, 22ఎ జాబితాలో కుట్ర జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారని తెలియజేశారు. ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టారని, అనుమతులు ఇచ్చింది తమరే..నిషేధిత జాబితాలో పెట్టింది తమరేనని లక్ష్మణ్ విమర్శించారు. ప్రజలు పూర్తిగా భయాందోళనలో ఉన్నారని, క్షమాపణ కాదని.. మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఏ ఆధారాలతో నిషేధిత జాబితాలో భూములను పెట్టారని లక్ష్మణ్ ప్రశ్నించారు.

22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్: నిషేధిత జాబితా 22ఏ లోని భూముల సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం వివరాలను వెల్లడించింది. బుధవారం ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఫోన్లో సంప్రదించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు.

22ఏ జాబితాలో చిక్కుకున్న ప్రైవేటు భూములకు సంబంధించి.. ప్రస్తుత వాస్తవ పరిస్థితి, హక్కుదారుల వద్ద ఉన్న పత్రాలు, గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలని మంత్రి ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు.. సమస్య పరిష్కారమైన చోట సబ్‌రిజిస్ట్రార్లు ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారమిస్తూ.. వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిస్తున్నారు.

బాలానగర్ పరిధిలో...

'బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని సర్వే నంబర్లు 101/1, 101/2, 102, 108, 109, 112, 81లో 3 వేల చ.మీ. స్థలంపై 22ఏ నిషేధం తొలగిపోయింది. ఈ సర్వే నంబర్లలోని భూములకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు' అని బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ వెల్లడించారు.

పోచారం గ్రామంలోని సర్వే నం.50లో...

'పోచారం గ్రామంలోని సర్వే నం.50ను ఏపీ హౌసింగ్ బోర్డు భూమిగా పేర్కొంటూ గతేడాది డిసెంబరులో 22ఏలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఇటీవల కలెక్టర్ నుంచి క్లియరెన్సు రావడంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం' అని నారపల్లి సబ్‌రిజిస్ట్రార్ సునీల్ తెలిపారు.

కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీలో..

తమ సొసైటీలోని 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించిట్లు అధికారులు వెల్లడించారని కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీ చక్రపాణి తెలిపారు. "సొసైటీలోని నంబరు 80సీలోని 250 గజాల స్థలాన్ని నెలరోజుల క్రితం కొనుగోలు చేశా. రిజిస్ట్రేషన్‌కు వెళ్తే 22ఏలో ఉందని తిరస్కరించారు. ఇప్పుడు దానికి ప్రభుత్వం పరిష్కారం చూపడంతో... మంగళవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. బుధవారం రిజిస్ట్రేషన్ పూర్తయింది' అని వివరించారు.

తెలంగాణ పవర్

సంపాదకీయం

శుక్రవారం, ఆగస్టు 21, 2026

మక్కా ఒప్పందం ముంచుతుందా...

పాకిస్తాన్ గత వారం సౌదీ అరేబియా, తుర్కియేలతో కలిసి ఒక కొత్త భద్రతా ఒప్పందంపై సంతకం చేసింది. ఈ ఒప్పందాన్ని 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' అని పిలుస్తున్నారు. ఒప్పందం, మిడిల్ ఈస్ట్‌లో రూపుదిద్దుకుంటున్న కొత్త భద్రతా వ్యవస్థలో పాకిస్తాన్ స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అలాగే ఆ ప్రాంతంలో దాని వ్యూహాత్మక ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడానికి సహాయపడుతుందని నిపుణులు చెబుతున్నారు.పాకిస్తాన్, సౌదీ అరేబియాల మధ్య ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన ఏడాదిలోపే ఈ మక్కా ఒప్పందం రూపుదిద్దుకుంది. భవిష్యత్తులో మరికొన్ని దేశాలు కూడా ఈ రక్షణ కూటమిలో చేరే అవకాశం ఉందని చెబుతున్నారు.ఇది కచ్చితంగా పాకిస్తాన్‌కు కలిసివచ్చే అంశమే. భారత్‌పై సాధించిన పెద్ద దౌత్య విజయంగా దీన్ని చూపించుకోవడానికి పాకిస్తాన్ శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తుంది. అయినప్పటికీ, భారత్‌కు వ్యతిరేకంగా జరిగే ఏ ఉమ్మడి సైనిక చర్యలోనైనా పాల్గొనే ఉద్దేశం తుర్కియే, సౌదీ అరేబియాలకు ఉందని నేను అనుకోను. ఈ ఒప్పందంలో చేరడానికి ఆ రెండు దేశాలకు సొంత కారణాలు, వేర్వేరు ప్రయోజనాలు ఉన్నాయి" అని శ్యామ్ సరన్ అంటున్నారు." తుర్కియేతో పాకిస్తాన్ సంబంధాల కంటే, చైనాతో దాని సైనిక కూటమే భారత్‌కు అత్యంత ప్రమాదకరమైనదని నా ఉద్దేశం. దీనితో పాటు మనం ఆందోళన చెందాల్సిన మరో విషయం ఏంటంటే... అమెరికా మళ్లీ పాకిస్తాన్‌తో సన్నిహిత సైనిక సంబంధాలను ప్రారంభించడం. అమెరికా, చైనా రెండింటి మద్దతు మళ్లీ పాకిస్తాన్‌కు లభించడం అనేది మక్కా ఒప్పందం కంటే భారత్‌కు అత్యంత ఆందోళన కలిగించే అంశం" అని శ్యామ్ సరన్ విశ్లేషించారు.మక్కా ఒప్పందం వల్ల మధ్య ప్రాచ్యంలో ముస్లిం మెజారిటీ దేశమైన పాకిస్తాన్ ప్రభావం పెరుగుతుందని ఆగస్టు 12న ఫారిన్ పాలసీ అనే మ్యాగజీన్‌లో ప్రచురితమైన ఒక వ్యాసంలో థింక్ ట్యాంక్ 'అట్లాంటిక్ కౌన్సిల్' సౌత్ ఏషియా సీనియర్ ఫెలో మైకేల్ కుగెల్‌మన్ రాశారు."తమ దేశాన్ని ఒక బాధ్యతారాహిత్యమైన లేదా అస్థిరమైన భాగస్వామిగా కాకుండా, ప్రపంచస్థాయి శక్తిగా చూపించుకోవాలని పాకిస్తాన్ నాయకులు కోరుకుంటున్నారు. కాబట్టి ఇది వారికి చాలా ముఖ్యం. పైగా పాకిస్తాన్ వ్యూహాత్మక ప్రయోజనాలకు మిడిల్ ఈస్ట్ అత్యంత కీలకమైనది. అక్కడ దానికి ప్రధాన మిత్రదేశాలు ఉన్నాయి. పాకిస్తాన్ దిగుమతి చేసుకునే అధిక శాతం ఇంధనం అక్కడి నుంచే వస్తుంది. అలాగే లక్షల మంది పాకిస్తానీలు అక్కడ ఉపాధి పొందుతున్నారు" అని ఆ వ్యాసంలో కుగెల్‌మన్ పేర్కొన్నారు.అయితే, భారత్ పరంగా చూస్తే, ఈ ఒప్పందం వల్ల పాకిస్తాన్‌కు పెద్దగా ఒరిగేదేమీ ఉండదని ఆయన స్పష్టం చేశారు."సౌదీ అరేబియా, తుర్కియేలతో పాక్ కుదుర్చుకున్న ఈ ఒప్పందం పాకిస్తాన్‌కు తన సరిహద్దు భద్రతా విషయంలో ఉపయోగపడకపోవచ్చు. పాకిస్తాన్ భారత్‌తో గతంలోనూ, అలాగే నిరుడు జరిగిన ఘర్షణలతో సహా అనేక యుద్ధాలు చేసింది. ఇది కాకుండా, ఇప్పుడు అఫ్గానిస్తాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వంతో కూడా తరచుగా సరిహద్దు ఘర్షణలు జరుగుతున్నాయి. కానీ అసలు నిజం ఏమిటంటే, పాకిస్తాన్ మిత్రదేశాలు దాని కోసం నేరుగా యుద్ధంలోకి దిగే అవకాశం లేదు" అని కుగెల్‌మన్ రాశారు.'ఒకవేళ పాకిస్తాన్‌పై భారత్ దాడి చేసినా.. భారత్‌కు వ్యతిరేకంగా సౌదీ అరేబియా ఆయుధాలు చేపడుతుందని అనుకోవడం అసంభవం. ఎందుకంటే, భారత్ కూడా సౌదీకి అత్యంత సన్నిహిత భాగస్వామి. తాలిబాన్ విషయంలోనూ దీని సంకేతాలు ఇప్పటికే కనిపిస్తున్నాయి.గత అక్టోబరులో అఫ్గానిస్తాన్ - పాకిస్తాన్ సరిహద్దుల్లో ఘర్షణలు చెలరేగాయి. సౌదీ అరేబియాతో ద్వైపాక్షిక రక్షణ ఒప్పందం కుదిరిన కొద్దికాలానికే ఈ ఘర్షణలు మొదలయ్యాయి. అయినప్పటికీ, సౌదీ అరేబియా ఆ ఒప్పందాన్ని అమలు చేస్తామని లేదా ఆ ఒప్పందం ప్రకారం ఈ ఘర్షణల్లో జోక్యం చేసుకుంటామని ఎప్పుడూ అనలేదు" అని మైకేల్ కుగెల్‌మన్ వివరించారు.ఇస్లాం పరంగా అత్యంత ప్రాముఖ్యత ఉన్న నగరంలో మూడు ప్రధాన ముస్లిం దేశాలు ఈ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దాంతో ఈ కూటమి భవిష్యత్తులో ఇతర ముస్లిం దేశాలను కూడా తనతో కలుపుకుని ముందుకు వెళ్తుందనే ప్రచారం జరుగుతోంది.ఈ నేపథ్యంలో ఈ కూటమి 'ముస్లిం నేటో' రూపాన్ని సంతరించుకుంటుందా? అనే ప్రశ్న తలెత్తుతోంది. ఈజిప్ట్, ఖతర్, అజర్‌బైజాన్, జోర్డాన్, సిరియా దేశాలు భవిష్యత్తులో ఈ కూటమి విస్తరణలో చేరే అవకాశమున్న సహజమైన భాగస్వాములని 'మిడిల్ ఈస్ట్ కౌన్సిల్ ఆన్ గ్లోబల్ అఫైర్స్' సీనియర్ నాన్-రెసిడెంట్ ఫెలో అలీ బాకిర్ అన్నారు.నేటోలో రెండో అతిపెద్ద సైనిక శక్తి ఉన్న దేశం తుర్కియే. ప్రపంచంలోనే ఏకైక ముస్లిం అణుశక్తి దేశం పాకిస్తాన్. ఇక సౌదీ అరేబియా అనేది అపారమైన చమురు, ఆర్థిక బలం, పాశ్చాత్య ఆయుధాలు ఉన్న దేశం. ఈ మూడు శక్తులు ఒకే వేదికపైకి రావడం అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.ఒకవేళ ఏదైనా దాడి జరిగినప్పుడు ఈ కొత్త కూటమి ఎలాంటి ఉమ్మడి చర్యలు తీసుకుంటుందనే దానిపై ఇప్పటికీ ఒక స్పష్టత లేదని 'అట్లాంటిక్ కౌన్సిల్' నాన్-రెసిడెంట్ సీనియర్ ఫెలో డానీ సిట్రినోవిచ్ అన్నారు.'ఈ సైనిక కూటమిలోని దేశాలకు ఒక ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలో పరస్పర సహకారం మాత్రమే సాధ్యమవుతుందని, ఉమ్మడి రక్షణ కూటమి సాధ్యం కాదని అన్నారు."సాధారణంగా ఉమ్మడి రక్షణ అనేది అందరికీ ఉన్న ఒకే ఉమ్మడి శత్రువుకు వ్యతిరేకంగా ఉంటుంది. ఉమ్మడి శత్రువు లేనప్పుడు రక్షణ రంగంలో పరస్పర సహకారం మాత్రమే పెరుగుతుంది. పాకిస్తాన్, తుర్కియే, సౌదీ అరేబియా దేశాలకు వేర్వేరు శత్రువులు ఉన్నారు. అందువల్ల ఈ ఒప్పందం తర్వాత ఆయుధాల తయారీ, వనరుల వినియోగంలో సహకారం పెరగవచ్చు. కానీ ఇది 'ముస్లిం నేటో'గా మాత్రం మారదు.సౌదీ-తుర్కియే-పాకిస్తాన్ రక్షణ ఒప్పందం కేవలం ప్రచారానికే పరిమితం. ఆచరణలో అంతగా ఉపయోగపడదు. పరస్పర రక్షణ ఒప్పందానికి 'ఉమ్మడి శత్రువు' ఉండటమే ప్రాథమిక సూత్రం.

- ఎడిటర్

పోషకాహార లోపం ముప్పు ఉన్న భారతీయ పిల్లల్లో ఎదుగుదల

-ఎముకలు కండరాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో పోషకాహార సప్లిమెంట్ సహాయపడుతుందని అధ్యయనం వెల్లడించింది

పోషకాహార లోపం ముప్పు ఉన్న పిల్లలకు నోటి ద్వారా ఇచ్చే పోషకాహార సప్లిమెంట్ అందించగా, కేవలం ఆహార సలహాలు పొందిన పిల్లలతో పోలిస్తే వారి ఎత్తు పెరుగుదల సుమారు 2.4 రెట్లు ఎక్కువగా, అలాగే లీన్ మాస్ (శరీరంలోని కొవ్వు కాని భాగాలు) పెరుగుదల దాదాపు 15% ఎక్కువగా కనిపించింది.

ఈ పరిశోధన ఫలితాలు కేవలం ఎత్తు, బరువు మాత్రమే కాకుండా లీన్ మాస్ ఎముకల ఆరోగ్యంలో కూడా మెరుగుదల ద్వారా ఆరోగ్యకరమైన ఎదుగుదల నాణ్యతను సూచిస్తున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ రంగంలో ప్రముఖ సంస్థ అయిన అబాట్ , పోషకాహార లోపం ముప్పు ఉన్న భారతీయ పిల్లలకు ఆహార సలహాలతో పాటు నోటి ద్వారా తీసుకునే పోషకాహార సప్లిమెంట్ అందించినప్పుడు, వారి ఎదుగుదలలో గణనీయమైన మెరుగుదల కనిపించిందని తెలిపే ఒక రాండమైజ్డ్ కంట్రోల్డ్ ట్రయల్ ఫలితాలను ప్రకటించింది. సప్లిమెంట్ పొందిన పిల్లల్లో, కేవలం ఆహార సలహాలు పొందిన పిల్లలతో పోలిస్తే ఆరు నెలల్లో ఎత్తు పెరుగుదల సుమారు 2.4 రెట్లు ఎక్కువగా, లీన్ మాస్ పెరుగుదల దాదాపు 15% ఎక్కువగా నమోదైంది.

ఈ అధ్యయనం చిల్డ్రన్ జర్నల్ అఫ్ క్లినికల్ మెడిసిన్ జర్నల్స్‌లో ప్రచురించబడింది. ఇందులో సుమారు 3 నుంచి 7 సంవత్సరాల వయస్సు కలిగిన, ఆహారం విషయంలో ఎంచుకుని తినే అలవాటు ఉన్న, పోషకాహార లోపంతో ఉన్న లేదా పోషకాహార లోపం ముప్పులో ఉన్న 223 మంది భారతీయ పిల్లలు పాల్గొన్నారు.

ఆరు నెలల పాటు అధ్యయనంలో పాల్గొన్న పిల్లలు వారి కుటుంబాలకు ఆహారంపై సలహాలు అందించారు. వారిలో సుమారు సగం మంది పిల్లలకు అదనంగా రోజుకు రెండు సార్లు పీడియా షూర్ అబాట్ పిల్లల కోసం తయారు చేసిన నోటి ద్వారా తీసుకునే పోషకాహార సప్లిమెంట్ ఇచ్చారు. పరిశోధకులు నిర్ణయించిన వ్యవధుల్లో పిల్లల ఎదుగుదల, ఆహారం తీసుకునే పరిమాణం, శరీర నిర్మాణం ఇతర ఆరోగ్య సూచికలను పరిశీలించారు.

శరీర నిర్మాణం ఎముకల ఆరోగ్యాన్ని డ్యూయల్-ఎనర్జీ ఎక్స్-రే అబ్సార్ప్షియోమెట్రీ ద్వారా అంచనా వేశారు. ఇది లీన్ మాస్, కొవ్వు పరిమాణం ఎముకల ఖనిజీకరణను ఖచ్చితంగా కొలవడానికి ఉపయోగించే ప్రామాణిక ఇమేజింగ్ విధానం. లీన్ మాస్ అంటే శరీర కొవ్వును మినహాయించి కండరాలు, ఎముకలు, అవయవాలు శరీరంలోని ఇతర భాగాలు.

ముఖ్యమైన ఫలితాలు:

శారీరక ఎదుగుదల నాణ్యత ఎముకల ఆరోగ్య సూచికల్లో మెరుగుదల:

సప్లిమెంట్ పొందిన పిల్లల్లో ఎత్తు, బరువు లీన్ మాస్ పెరిగాయి. అదే సమయంలో, వయస్సుకు అనుగుణమైన బి ఎం ఐ డిఎక్స్ ఏ కొలతల ప్రకారం అధిక కొవ్వు పేరుకుపోవడం కనిపించలేదు. డిఎక్స్ ఏ పరీక్ష ద్వారా ఎముకల ఖనిజ సాంద్రతలో 35% పెరుగుదల, అలాగే ఎముకల ఖనిజ పరిమాణంలో మెరుగుదల నిర్ధారించబడింది.

లోపాన్ని భర్తీ చేస్తూ వేగవంతమైన ఎదుగుదల :

పోషకాహార లోపం ముప్పు ఉన్న, సప్లిమెంట్ పొందిన పిల్లల్లో ఆరు నెలల్లో వయస్సుకు అనుగుణమైన బరువు ఎత్తు శాతాల్లో 4 రెట్లు వరకు ఎక్కువ పెరుగుదల కనిపించింది. కేవలం ఆహార సలహాలు పొందిన పిల్లలతో పోలిస్తే వారు వేగంగా ఆరోగ్యకరమైన ఎదుగుదల స్థాయిల వైపు చేరుకున్నారు. పిల్లవాడు తన వయస్సులోని ఇతర పిల్లలతో పోలిస్తే ఎలా ఎదుగుతున్నాడో చూపించడానికి పర్సెంటైల్ (శాతం స్థానం) ఉపయోగిస్తారు.

లీన్ మాస్‌లో అధిక పెరుగుదల:

సప్లిమెంట్ పొందిన పిల్లల్లో లీన్ మాస్ ఎక్కువగా పెరిగింది. ఇది ఆరోగ్యకరమైన ఎదుగుదలలో భాగంగా కండరాలు మొత్తం శారీరక బలంలో మెరుగుదలను సూచిస్తుంది.

ఆహార పోషక విలువలో మెరుగుదల:

సప్లిమెంట్ తీసుకున్న పిల్లల్లో మూడు నెలల సమయంలో శక్తి (కేలరీలు), కార్బోహైడ్రేట్లు ప్రోటీన్ తీసుకునే పరిమాణం ఎక్కువగా ఉంది. ఈ మెరుగుదలలు ఆరు నెలల సమయంలో కూడా కొనసాగాయి. పోషక స్థితి మెరుగుదలకు సూచికగా ఉపయోగించే మధ్య పైచేయి చుట్టుకొలత పర్సెంటైల్‌లో కూడా ఎక్కువ మెరుగుదల కనిపించింది.

"పోషకాహార లోపాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి, లక్ష్యిత పోషకాహార సహాయంతో పరిష్కరించడం ఎంత ముఖ్యమో ఈ పరిశోధన తెలియజేస్తుంది. ముఖ్యంగా, ప్రయోజనాలు కేవలం బయటికి కనిపించే ఎదుగుదల కొలతలకే పరిమితం కాకుండా లీన్ మాస్ ఎముకల ఆరోగ్యానికి కూడా విస్తరించడం ఎంతో ముఖ్యమైన విషయం. ఇది పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలపై మరింత సమగ్ర దృక్కోణాన్ని అందిస్తుంది," అని పుణే, భారతదేశంలోని జెహాంగీర్ క్లినికల్ డెవలప్మెంట్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్ ఈ అధ్యయనానికి ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ అనురాధ ఖడిల్కర్ తెలిపారు.

పోషకాహారం, పిల్లల ఎదుగుదల

"పోషకాహార లోపం ముప్పులో ఉన్న పిల్లలు ఆరోగ్యకరమైన ఎదుగుదలను సాధించేందుకు లక్ష్యిత పోషకాహార సహాయం ఉపయోగపడుతుందని పెరుగుతున్న శాస్త్రీయ ఆధారాలకు ఈ అధ్యయనం మరింత బలం చేకూరుస్తోంది," అని భారతదేశంలోని అబాట్ న్యూట్రిషన్ బిజినెస్ లో మెడికల్ & సైంటిఫిక్ అఫైర్స్ డైరెక్టర్ డాక్టర్ ప్రీతి ఠాకూర్ తెలిపారు.

"ముఖ్యంగా, ఈ ఫలితాలు కేవలం ఎత్తు బరువులోనే కాకుండా లీన్ మాస్ ఎముకల ఆరోగ్యంలో కూడా మెరుగుదల ఉన్నట్లు చూపిస్తున్నాయి. తద్వారా పిల్లల ఎదుగుదల ఫలితాలను మరింత సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుంది," అని ఆమె తెలిపారు.

అబాట్ యొక్క పీడియా షూర్ ఉత్పత్తికి 30 సంవత్సరాల కాలంలో నిర్వహించిన 20కి పైగా క్లినికల్ అధ్యయనాల మద్దతు ఉందని, పోషకాహార లోపం ముప్పులో ఉన్న లేదా ఎదుగుదలలో వెనుకబడుతున్న పిల్లలకు ఇది సహాయపడుతుందని సంస్థ తెలిపింది.

భారతదేశంలో బాల్య పోషకాహార లోపం ఇప్పటికీ ఒక ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. నేషనల్ ఫామిలీ హెల్త్ సర్వే (ఎన్ఎఫ్ఎస్-6, 2023--24) గణాంకాల ప్రకారం, దేశవ్యాప్తంగా 5 సంవత్సరాల లోపు పిల్లల్లో 29.3% మంది వయస్సుకు తగ్గ ఎత్తు లేకుండా ఉండగా, 31.8% మంది తక్కువ బరువుతో ఉన్నారు. ఇది సమర్థవంతమైన పోషకాహార జోక్యాల అవసరాన్ని స్పష్టంగా తెలియజేస్తోంది.

ఈ నేపథ్యంలో, తగినంత పోషకాహారం అందని పిల్లల్లో ఎదుగుదల లోటును తగ్గించడంలో సహాయపడగల పోషకాహార విధానాలపై జరుగుతున్న శాస్త్రీయ పరిశోధనలకు ఈ అధ్యయన ఫలితాలు మరింత ఆధారాలను జోడిస్తున్నాయి.

జానపద పరిరక్షణకు కళాకారుల ఐక్యతే బలం

అరుణోదయ విమలక్క

విమలక్క చేతుల మీదుగా కళాకారులకు ఐటీఎఫ్ గుర్తింపు కార్డుల పంపిణీ

వేములవాడ, ఆగస్టు20 : జానపద కళల పరిరక్షణకు కళాకారుల ఐక్యతే ప్రధాన బలమని అరుణోదయ విమలక్క అన్నారు. వేములవాడలో ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ (ఐటీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లాల వారీగా సభ్యత్వం పొందిన కళాకారులకు సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. మున్నూరు కావు నిత్యాన్నదాన సత్రంలో జరిగిన కార్యక్రమంలో అరుణోదయ విమలక్క కళాకారులకు గుర్తింపు కార్డులను అందజేశారు.

ఐటీఎఫ్ ఫౌండర్ సభ్యులు మారం ప్రవీణ్‌కుమార్ (పప్పీ హీరో), బుర్ర నర్సింహ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ తెలంగాణ పల్లె సంస్కృతి, జానపద కళలు ఈ నేలలో పుట్టిన గొప్ప సాంస్కృతిక సంపద అని పేర్కొన్నారు. మట్టి పరిమళించినట్టే పల్లె గొంతుక నుంచి వెలువడే జానపద గీతానికి ప్రత్యేకమైన మాధుర్యం ఉంటుందని అన్నారు.

జానపద కళలు, పల్లె సంస్కృతిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత కళాకారులపై ఉందని తెలిపారు. కళాకారులకు సముచిత గుర్తింపు, వారి



అభ్యున్నతి కోసం అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కళాకారుల సమస్యలను సమష్టిగా పరిష్కరించుకునేందుకు సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఐటీఎఫ్ ఫౌండర్ సభ్యులు మాట్లాడుతూ జిల్లాల వారీగా కళాకారులను సంస్థలో భాగస్వాములను చేస్తూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వ గుర్తింపు కార్డుల పంపిణీ ద్వారా కళాకారులకు సంస్థతో అధికారిక అనుబంధం ఏర్పడటంతో పాటు వారి సంక్షేమం, అభ్యున్నతికి మరింత సమన్వయంతో పనిచేసే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

కళాకారుల సమస్యల పరిష్కారం, వారి హక్కులు, సంక్షేమం కోసం ఐటీఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం గుర్తింపు కార్డులు పొందిన కళాకారులకు అరుణోదయ విమలక్క శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం పటేల్స్ అధ్యక్షుడు కొండ దేవయ్య, స్థానిక నాయకులు ఇప్పపుల అజయ్, మారం కుమార్‌తో పాటు పలువురు కళాకారులు, ఐటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 20 తెలంగాణ పవర్ : భారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, ఆధునిక భారత నిర్మాణం కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు



రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించడంతో పాటు సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని పేర్కొన్నారు.

పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతం, యువతకు ఓటు హక్కు కల్పించడం, సమాచార సాంకేతిక రంగానికి పునాదులు వేయడం వంటి కీలక నిర్ణయాలు రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని అన్నారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, గుమస్తాల సంఘం నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులర్పించారు.

పుట్టినరోజు సందర్భంగా సేవాకార్యక్రమాలు

ఆగస్టు : 20: నాగర్ కర్నూల్ (తెలంగాణ పవర్) తన కుటుంబ సభ్యుల పుట్టినరోజులను సేవాకార్యక్రమాలతో జరుపుకునే లయన్స్ మాజీ గవర్నర్, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ రాధాకృష్ణ తన పుట్టినరోజైన ఆగష్టు 20 రోజు లయన్స్ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు తన వంతు బాధ్యతగా ఇరవై వేల రూపాయల చెక్ ను క్లబ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, కార్యదర్శి పరమేశ్వర్ రెడ్డి, కోశాధికారి ప్రేమ్ కుమార్ రెడ్డి లకు అంద జేశారు.

అదే విధంగా జిల్లా రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సమావేశాలు జరుపుకునేందుకు

సౌలబ్యంగా పదకొండువేల రూపాయలతో ఇరవై కుర్చీలు చైర్మన్ ఆకుతోట సాయిబాబు,స్టేట్ కమిటీ సభ్యుడు రమేష్ రెడ్డి కి అంద జేశారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఆకుతోట సాయిబాబు లు మాట్లాడుతూ వ్యక్తి గత క్రమశిక్షణ కలిగియుండి, స్వచ్ఛంద సంస్థలు నిర్వహించే సేవా కార్యక్రమాలలో నిరంతరంగా పాల్గొనడమే కాకుండా, ఆర్థికంగా సాయం అందిస్తూ సంస్థల



అభివృద్ధికి సహకరిస్తున్న రాధాకృష్ణ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు.

ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు నడవాలంటే దాతల సాయం కావాలని ప్రతి ఒక్కరు తన పుట్టినరోజు లేదా కుటుంబ సభ్యుల పుట్టినరోజు లను ఏదో ఒక సేవా కార్యక్రమం తో జరుపుకోవాలని, అందువల్ల కలిగే ఆనందం పొందాలని సూచించారు

సీనియర్ ఫోటో & వీడియో గ్రాఫర్ల సన్మాన కార్యక్రమం లో పాల్గొన్న షేక్ ఉసేన్..... మారగాని వెంకట్

ఖమ్మం బ్యూరో ఆగస్టు 20: ముదిగొండ మండల ఫోటోగ్రాఫర్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సీనియర్ ఫోటోగ్రాఫర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హుస్సేన్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు మారగాని వెంకట్....!,(ఖమ్మంజిల్లా)ఫోటోగ్రాఫర్ అసోయేషన్, తిరుపతిరావు, బండారు శేషగిరి, బండారు శేషగిరి, మేఘన శీను, ముదిగొండ మండలఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు, షేక్ జానీ, శామ్యూల్ కోటేశ్వరరావు,మేకపోతుల చందు, టీ ప్రకాష్, అశోక్, రఫీ తదితరులు పాల్గొన్నారు



సైబర్ క్రైమ్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ రోహిత్ రాజు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 20 తెలంగాణ పవర్ : భద్రాద్రి కొత్తగూడెం మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంఆర్ఎమ్, జీఆర్ఎమ్, సమన్వయ, సహాయోగ్ తదితర ఆధునిక పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన తెలంగాణ పోలీస్ యూనిట్లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు లభించింది.

సైబర్ నేరాల నియంత్రణ, ఫిర్యాదుల పరిష్కారం, సమాచార మార్పిడి తదితర అంశాల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగిస్తూ సైబర్ క్రైమ్ సిబ్బంది కనబరిచిన ప్రతిభకు ఈ గుర్తింపు దక్కింది.

ఈ సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.

జిల్లా పోలీస్ శాఖకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు రావడం పట్ల అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, బాధితులకు వేగంగా న్యాయం అందించేందుకు మరింత సమన్వయంతో పనిచేస్తామని సిబ్బంది తెలిపారు

మహిళా సాధికారతకు నాబార్డ్--సెట్విన్ సంయుక్త శిక్షణ -జహీరాబాద్‌లో 'ఎల్ఈడీపీ' ప్రారంభోత్సవం



జహీరాబాద్ ఆగస్టు 20:: మహిళల్లో స్వయం ఉపాధి, ఆర్థిక స్వావలంబన పెంపొందించడమే లక్ష్యంగా నాబార్డ్ ఆర్థిక సౌజన్యంతో, సెట్విన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ సెట్విన్ శిక్షణా కేంద్రంలో లైవ్లీహుడ్ అండ్ ఎంటర్‌ప్రైజ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ను గురువారం ప్రారంభించారు.మహిళలకు దుస్తుల తయారీ, గృహాలంకరణ వస్త్రాల తయారీపై శిక్షణను ఇవ్వనున్నారు. సెట్విన్ ఛైర్మన్ గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ సెట్విన్ ఒక ప్రతిష్ఠాత్మక సంస్థని, జహీరాబాద్ పరిసర ప్రాంత ప్రజల కోసం ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ఇక్కడి ప్రజలు నైపుణ్యాలు నేర్చుకుని జీవనోపాధి పొందాలనే ఉద్దేశంతో పీఎం-వికాస్,ఎల్ఈడీపీ వంటి ఎన్నో విశిష్ట కార్యక్రమాలను, మరిన్ని కోర్సులను భవిష్యత్తులో జహీరాబాద్‌కు తీసుకువస్తామని పేర్కొన్నారు. స్థానికులు ఈ అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని పిలుపునిచ్చారు. సెట్విన్ స్టేట్ ఇన్‌ఛార్జ్ అమీనా భాను మాట్లాడుతూ మహిళా సాధికారతే ప్రధాన ధ్యేయంగా ఈ శిక్షణను రూపొందించామని, దీని ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పేర్కొన్నారు. నాబార్డ్ ప్రతినిధి కృష్ణతేజ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఇలాంటి సువర్ణావకాశాలను సద్వినియోగం చేసుకుంటూ,సరికొత్త వ్యాపార ఆలోచనలతో ముందుకెళ్లి కుటుంబాలకు ఆర్థిక వెన్నెముకగా నిలవాలని ఆకాంక్షించారు. ట్రైనింగ్ కోఆర్డినేటర్ శాలిని పసారి మాట్లాడుతూ స్థానిక మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడానికి, స్వావలంబనతో జీవించడానికి ఇదొక గొప్ప అవకాశమని తెలిపారు. అలాగే జహీరాబాద్ సెట్విన్ కేంద్రంలో అత్యంత నామమాత్రపు ఫీజుతో కంప్యూటర్స్, టైలరింగ్, బ్యూటీషియన్ మరియు ప్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ వంటి పలు రాష్ట్ర స్థాయి సర్టిఫికేట్ కోర్సులను కూడా అందిస్తున్నామని, ఆసక్తిగల మహిళలు, యువత ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నీటి సమస్యను తీర్చిన ఎంపీ రఘురామ్ రెడ్డి

ఖమ్మం బ్యూరో ఆగస్టు 20: ఖమ్మం ఎంపీ (ఆర్ ఆర్ ఆర్) రామ్ సహాయం రఘురాం రెడ్డి, సహకారంతోఎల్బీనగర్ గోపాలపురం 8వ డివిజన్లో బోర్వెల్ కి నీటి కొరత సమస్య దృష్టిలో పెట్టుకొని ప్రాంతం వాసులు అడిగిన వెంటనే నిధులను మంజూరు చేసి ఎంపీ కోటాలో సహాయ నిధులు కేటాయించి, బోరు అమలు చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బోడ శ్రావణ్ కుమార్,8వ డివిజన్ గోపాలపురం ఎల్బీనగర్ ఇన్చార్జ్ యండ్రాతి మురళీకృష్ణ, డివిజన్ కోఆర్డినేటర్ అందోస్ కోటేశ్వరరావు,డివిజన్ కార్యదర్శి తేజవత్ మురళి, డివిజన సలహాదారులు డాక్టర్ మహేష్ గౌడ్, ఐఎన్టియుసి డిస్టిక్ ఆటో యూనియన్ కార్యదర్శి భానోద్ గోపాలకృష్ణ, తగరం నాగరాజు, కందిమల్ల సత్యనారాయణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు



మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రి పనులపై సందేహాలు..? బీమ్ అంశంపై టీఎంఐడీసీ వివరణ.. నాణ్యతపై అధికారుల స్పష్టత





మెట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 20 (తెలంగాణ పవర్) : మెట్‌పల్లి ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులపై స్థానికంగా కొన్ని సందేహాలు వ్యక్తమయ్యాయి. రూ. 7.63 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా..? అధికారులు క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నారా..? అనే చర్చ జరుగుతోంది. ముఖ్యంగా స్లాబ్ వేసే సమయంలో వెనుక వైపు బీమ్ కొద్దిగా పక్కకు వచ్చినట్లు కనిపించడంపై స్థానికంగా చర్చ జరిగింది. పిల్లర్లు, బీమ్‌లు, నిర్మాణ సామగ్రి నాణ్యతపై స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

టీఎంఐడీసీ అధికారుల వివరణ

ఆసుపత్రి భవన నిర్మాణ పనులపై తెలంగాణ పవర్ మెట్‌పల్లి ప్రతినిధి వివరణ కోరగా, టీఎంఐడీసీ డీఈ రాజారెడ్డి స్పందిస్తూ.. భవనంలోని పిల్లర్లు సరిగానే ఉన్నాయని తెలిపారు. స్లాబ్ వేసే సమయంలో వెనుక వైపు బీమ్ కొద్దిగా పక్కకు వచ్చినట్లు గుర్తించామని, దీనిని సాంకేతికంగా పరిశీలించినట్లు వివరించారు. అదేవిధంగా టీఎంఐడీసీ ఈఈ విశ్వప్రసాద్‌ను వివరణ కోరగా, నిర్మాణ పనులు సాంకేతిక ప్రమాణాలు, ఆమోదిత డిజైన్ ప్రకారమే కొనసాగుతున్నాయని తెలిపారు. బీమ్‌కు సంబంధించిన అంశం భవన భద్రతపై ప్రభావం చూపదని స్పష్టం చేశారు. నిర్మాణంలో ఉపయోగిస్తున్న సిమెంట్, స్టీల్, కాంక్రీట్ తదితర మెటీరియల్స్‌కు నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నామని, కాంక్రీట్ క్యూబ్ టెస్టులు, ఇతర సాంకేతిక పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షిస్తున్నారని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.

దొనికెల నవీన్ ఏమన్నారు..?

బీజేపీ మెట్‌పల్లి పట్టణ అధ్యక్షుడు దొనికెల నవీన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం ప్రజలకు ఎంతో ముఖ్యమైనదని అన్నారు. రూ. 7.63 కోట్ల ప్రజాధనంతో నిర్మిస్తున్న ఈ భవనంలో నాణ్యత విషయంలో ఎలాంటి సందేహాలకు తావు లేకుండా అధికారులు పూర్తి పారదర్శకత పాటించాలని కోరారు. ప్రజల్లో వ్యక్తమవుతున్న సందేహాలను సాంకేతిక వివరాలతో నివృత్తి చేయాలని, నిర్మాణ పనులు త్వరగా పూర్తై ప్రజలకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా ఆయన బీమ్ కొద్దిగా పక్కకు రావడానికి కారణమేంటి..? ఈ అంశంపై సాంకేతిక పరిశీలన జరిగిందా..? నిర్మాణ సామగ్రికి నాణ్యత పరీక్షలు నిర్వహిస్తున్నారా..? పరీక్షల ఫలితాలు సంతృప్తికరంగా ఉన్నాయా..? రూ. 7.63 కోట్ల పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారా..? అనే ప్రశ్నలను ప్రస్తావించారు.

మొత్తంగా ఆసుపత్రి నిర్మాణ పనులు సాంకేతిక ప్రమాణాల మేరకే కొనసాగుతున్నాయని టీఎంఐడీసీ అధికారులు స్పష్టం చేశారు. దీర్ఘకాలం ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ఆసుపత్రి కావడంతో నిర్మాణ నాణ్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

అభివృద్ధి పనులపై ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మంథని మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కన్నాల గ్రామంలోని వ్యవసాయ భూములను, అడవి సోమనపల్లిలో నిర్మాణం అవుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను, సోమనపల్లి లోని ప్రభుత్వ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అనంతరం మంథని మున్సిపల్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ

సింగరేణి నీటి కారణంగా తమ వ్యవసాయ భూములు ముంపునకు గురవుతున్నాయని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించామని, ఇప్పటివరకు ఎలాంటి పెద్దస్థాయి ముంపు జరగలేదని తెలిపారు.

భవిష్యత్తులో కూడా సింగరేణి నీటి వల్ల వ్యవసాయ భూములు ముంపునకు గురికాకుండా అవసరమైన ముందస్తు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని సింగరేణి అధికారులను ఆదేశించారు.

వచ్చే విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ప్రారంభించేలా నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పనుల పురోగతికి సంబంధించి నెలవారీ లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యలను పెండింగ్‌లో ఉంచవద్దని అధికారులను ఆదేశించారు.

ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలను సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు.

అనంతరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనులకు అవసరమైన వాహనాలు, ఇతర సౌకర్యాల కోసం తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు.

పాత సీసీ రోడ్లకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంతో పాటు, అవసరమైన ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణం, అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

పట్టణంలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమాల్లో మంథని మున్సిపల్ చైర్మన్ వి.శ్రీనివాస్, వైస్ చైర్మన్ సయేందర్ రెడ్డి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో 'కమీలియో' కస్టమైజ్డ్ ఫ్యాషన్ ఫుట్‌వేర్ బ్రాండ్ ప్రారంభం



హైదరాబాద్: పాదరక్షలు మన దైనందిన జీవితానికి అనుగుణంగా ఉండాలి కానీ, వాటి కోసం మన జీవనశైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉండకూడదనే సరళమైన ఆలోచనతో 'కమీలియో' రూపుదిద్దుకుంది. సౌకర్యవంతంగా, ఆకర్షణీయంగా, వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఉండే పాదరక్షలను కమీలియో రూపొందిస్తోంది. రోజువారీ పనుల నుంచి ప్రయాణాల వరకు ప్రతి సందర్భంలోనూ సులభంగా ఉపయోగించుకునేలా, స్టైల్‌తో పాటు వ్యక్తిగత అభిరుచికి ప్రాధాన్యతనిస్తూ వీటిని తయారు చేస్తున్నారు.

ఈ బ్రాండ్ ప్రత్యేకతలో ప్రధానమైనది ఎంపిక చేసుకునే స్వేచ్ఛ. 1,000కి పైగా కలర్ కాంబినేషన్లతో వినియోగదారులు తమ అభిరుచి, వ్యక్తిత్వం, మూడ్‌కు అనుగుణంగా పాదరక్షలను కస్టమైజ్ చేసుకునే అవకాశం ఉంది. మినిమల్‌గా, ప్లేఫుల్‌గా, బోల్డ్‌గా లేదా తమకు నచ్చిన ప్రత్యేక శైలిలో ఫుట్‌వేర్‌ను ఎంపిక చేసుకోవచ్చు.

కమీలియో వెనుక ఉన్న బృందం

కమీలియోను డిజైన్ ఆలోచన, వ్యాపార వ్యూహం, ఫుట్‌వేర్ పరిశ్రమపై లోతైన అవగాహన కలిగిన నిపుణుల బృందం రూపొందించింది. ఈ కోర్ టీమ్‌లో ×ూదీ, ××ు, చీ×ఖీ వంటి ప్రముఖ విద్యాసంస్థల నుంచి వచ్చిన నిపుణులు ఉన్నారు. 8--9 సంవత్సరాల పరిశ్రమ అనుభవంతో డిజైన్, ఆపరేషన్స్, రిటైల్, బ్రాండ్ బిల్డింగ్ వంటి విభాగాల్లో సమన్వయంతో పనిచేస్తున్నారు.

సృజనాత్మకతతో పాటు వ్యూహాత్మక ఆలోచన కలిగిన ఈ బృందం, కేవలం అందంగా కనిపించే ఫుట్‌వేర్ కాకుండా, ఆచరణాత్మకంగా, సౌకర్యవంతంగా, విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురాగలిగేలా ఉత్పత్తులను రూపొందిస్తోంది.

రోజువారీ జీవితానికి కమీలియో ఎందుకు అనుకూలం?

కమీలియో ఫుట్‌వేర్‌ను రోజువారీ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించారు. వీటిలో అనేక మోడళ్లు నీటి నిరోధకత కలిగి ఉండటంతో పాటు, సులభంగా శుభ్రం చేసుకునేలా, త్వరగా ఆరిపోయేలా తయారు చేశారు. భారతదేశంలోని వాతావరణ పరిస్థితులకు, బిజీ జీవనశైలికి ఇవి అనుకూలంగా ఉంటాయి.

కొన్ని డిజైన్లు తేలికగా ఉండటంతో ప్రయాణాల సమయంలోనూ సులభంగా తీసుకెళ్లవచ్చు. సౌకర్యానికి కమీలియో అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. చర్మానికి అనుకూలంగా ఉండే మెటీరియల్‌తో, సులభంగా నడవడానికి మరియు రోజువారీ కదలికలకు అనువుగా ఫుట్‌వేర్‌ను రూపొందిస్తున్నారు. అదనపు కుషనింగ్, సపోర్ట్ కోరుకునే వారికి మరింత మందమైన, సౌకర్యవంతమైన సోల్‌తో కూడిన మోడళ్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

ఆకర్షణీయంగా, ఆధునికంగా, వివిధ సందర్భాలకు సరిపోయేలా రూపొందించిన కమీలియో ఫుట్‌వేర్‌ను ప్రత్యేక సందర్భాల కోసం దాచిపెట్టకుండా రోజువారీ జీవితంలోనూ ఉపయోగించుకోవచ్చు.

కమీలియోను ఎందుకు ఎంచుకోవాలి?

కమీలియో ట్రెండ్‌లకు అనుగుణంగా మారడం గురించి కాదు --- మీ జీవనశైలికి అనుగుణంగా ఉండటం గురించి. సౌకర్యంలో రాజీ లేకుండా, అదనపు శ్రమ లేకుండా స్టైల్‌ను అందించడం, మీకు నచ్చిన విధంగా కస్టమైజ్ చేసుకునే అవకాశాన్ని కల్పించడం కమీలియో ప్రత్యేకత.

వినియోగదారుల అభిరుచులను అర్థం చేసుకుని, ప్రతి అంశాన్ని ఆలోచనాత్మకంగా డిజైన్ చేసే బ్రాండ్‌గా కమీలియో ముందుకు సాగుతోంది. ఎంపిక, సౌకర్యం, వ్యక్తిగత అభిరుచికి అనుగుణంగా ఉండే ఫుట్‌వేర్‌ను కోరుకునే ప్రతి ఒక్కరి కోసం కమీలియో రూపొందించబడిందని సంస్థ ప్రతినిధులు తెలిపారు.

వణుకు పుట్టిస్తున్న వైద్య ఖర్చులు

ముంబై, ఆగస్టు 20, (న్యూస్ పల్స్) ఊహించని వైద్య ఖర్చులు తమకు ఒత్తిడిని కలిగిస్తున్నాయని 94 శాతం మంది భావిస్తున్నారని తాజా అధ్యయనంలో తేలింది. భారత్‌లో ఉద్యోగ భద్రత, ప్రపంచ అస్థిరత, ఇఓఎల కంటే కూడా పెరుగుతున్న మెడికల్ ఖర్చులే ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయని టాటా ఏఐజీకి చెందిన 'ది కార్పొరేట్ హెల్త్ ప్రొటెక్షన్ పల్స్ 2026' అధ్యయనంలో వెల్లడైంది. ఉద్యోగం కోల్పోతే దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు 6 నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నెట్టుకురాగలరు.ప్రొటెక్షన్ గ్యాప్ ? పని చేసే సంస్థ ఇచ్చే బీమాతో పాటు అదనపు ఆరోగ్య బీమా ఉండటం ముఖ్యమని 84 శాతం మంది భావిస్తున్నారు, అయినప్పటికీ దాదాపు సగం మంది ఉద్యోగులు పనిచేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ) కాకుండా వ్యక్తిగత ఆరోగ్య బీమాను కలిగి లేరు. అవగాహన లోపం, తర్వాత కొనుగోలు చేద్దాంలే అనే అలవాటు వ్యక్తిగత ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి ప్రధాన అడ్డంకులుగా నిలుస్తున్నాయి. భారత శ్రామిక శక్తిపై ఆరోగ్య సంరక్షణ మోపుతున్న పెరుగుతున్న ఆర్థిక భారాన్ని కూడా ఈ అధ్యయనం తెలిపింది. ఊహించని వైద్య ఖర్చులు తమకు ఆర్థిక ఒత్తిడిని కలిగిస్తున్నాయని ఇందులో పాల్గొన్న దాదాపు 94 శాతం మంది (రెస్పాండెంట్లు) తెలిపారు. ఉద్యోగం కోల్పోవడం లేదా కెరీర్ ఆగిపోవడం కంటే పెద్ద ఆందోళనగా మారింది. ఉద్యోగం లేకుండా ఒక ఏడాది కంటే ఎక్కువ రోజులు తాము ఆర్థికంగా నెట్టుకురాగలమని కేవలం 12% మంది మాత్రమే భావిస్తున్నారు. ఉద్యోగం కోల్పోయినప్పుడు దాదాపు ప్రతి 10 మందిలో ఏడుగురు కేవలం ఆరు నెలలు లేదా అంతకంటే తక్కువ కాలం మాత్రమే ఆర్థికంగా నిలదొక్కుకోగలమని చెప్పారు. దీర్ఘకాలం ఆదాయాన్ని కోల్పోవడాన్ని తట్టుకునేందుకు చాలా మంది కార్పొరేట్ ఉద్యోగులు సిద్ధంగా లేరని ఈ ఫలితాలు వెల్లడించాయి.కుటుంబానికి ఆరోగ్య బీమా, ఆసుపత్రి ఖర్చులు, జీవనశైలి వ్యాధులు, మానసిక ఆరోగ్యం, అత్యవసర పరిస్థితుల కోసం పొదుపు లేకపోవడం వంటివి కార్పొరేట్ భారత్‌లో ప్రధాన 5 ఆరోగ్య సంబంధిత ఆందోళనకర అంశాలుగా నిలిచాయి. ఉద్యోగం మారే సమయంలో ఆదాయం కోల్పోవడం, ఇఓఎలను మించి వైద్య ఖర్చులే అతిపెద్ద ఆర్థిక ఆందోళన అని ఈ అధ్యయనం స్పష్టం చేసింది. రెస్పాండెంట్లలో ఉద్యోగం మారే సమయంలో అంతరాయం లేని ఆరోగ్య బీమా కవరేజ్ ముఖ్యం అని 88 శాతం మంది భావిస్తున్నప్పటికీ, మెడికల్ కవరేజీ కొనసాగింపును అందించే సొల్యూషన్స్ కేవలం 40% మందికే తెలుసు. అంటే ఉద్యోగ మార్పు ఈ కీలక దశలో బీమా గురించి అవగాహన పెంచాల్సిన అవసరం ఉంది. "కార్పొరేట్ ఉద్యోగులు పని చేసే సంస్థ అందించే ఆరోగ్య బీమాను ఎలా చూస్తున్నారనేది అర్థం చేసుకోవడం. సన్నద్ధతలో ఇప్పటికీ ఉన్న లోటుపాట్లను గుర్తించడం ఈ అధ్యయనం ఉద్దేశ్యం. ఉద్యోగుల శ్రేయస్సుకు గ్రూప్ మెడికల్ కవర్ ముఖ్యమే అయినప్పటికీ, వైద్య అత్యవసర పరిస్థితి లేదా ఉద్యోగ మార్పు సమయంలో తమ కవరేజ్ ఏ మేరకు ఉంటుందో.. అది సరిపోతుందో లేదో చాలా మందికి క్లారిటీ లేదు. వైద్య ఖర్చులు పెరుగుతున్న కొద్దీ, అవగాహన, ఆర్థిక సన్నద్ధత మరింత ముఖ్యం. ఈ విశ్లేషణలు, ఉద్యోగులు తమ ఆరోగ్య రక్షణ అవసరాలపై సమాచారంతో కూడిన నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహిస్తాయి. ఆర్థికంగా నిలకడైన శ్రామిక శక్తిని నిర్మించడానికి యజమానులు, బీమా సంస్థలు, విధానకర్తల మధ్య మెరుగైన సహకారాన్ని పెంపొందిస్తాయని ఆశిస్తున్నట్లు" టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్ సంస్థ రీటైల్ - హెల్త్ అండర్‌రైటింగ్ హెడ్ డాక్టర్ సంతోష్ పురి తెలిపారు.ఉద్యోగం చేసే సంస్థ అందించే గ్రూప్ మెడికల్ కవర్ (జీఎంసీ)ని నిశితంగా పరిశీలిస్తే కొన్ని విషయాలు బయటపడతాయి. కంపెనీ అందించే జీఎంసీతో పాటు అదనపు ఆరోగ్య కవరేజ్ కలిగి ఉండాలని 84% మంది నమ్ముతున్నప్పటికీ, యజమాని అందించే కవర్ కాకుండా దాదాపు సగం మంది (45 శాతం) ఎలాంటి అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి లేరు. అదనపు ఆరోగ్య బీమాను కొనుగోలు చేయడానికి అవగాహన లోపం, తర్వాత పాలసీ తీసుకుందామనే వైఖరి ప్రధాన అడ్డంకిగా ఉన్నట్లు వెల్లడైంది. ముఖ్యంగా 28-34 సంవత్సరాల వయస్సు గలవారిలో ఇది ఎక్కువగా ఉంది.ఈ అధ్యయనం ద్వారా ఉద్యోగులు తమ గ్రూప్ మెడికల్ కవరేజ్ (జీఎంసీ) పట్ల సంతృప్తిగా ఉన్నప్పటికీ, ఆ కవరేజ్ ఎంతవరకు సరిపోతుందనే దానిపై వారికి నమ్మకం లేదు. అత్యవసర ఆసుపత్రి చేరిక సమయంలో యజమాని అందించే జీఎంసీ ఒక్కటే సరిపోదని దాదాపు 75 శాతం మంది అంగీకరించారు. కంపెనీ అందించే ఆరోగ్య బీమా పరిధి, పరిమితులపై ఉద్యోగుల అవగాహనలో లోపాలను ఈ సర్వే వెలుగులోకి తెచ్చింది. యజమాని అందించే జీఎంసీ అన్ని ఫీచర్లు, ప్రయోజనాల గురించి తమకు పూర్తిగా తెలుసునని కేవలం 41 శాతం మంది ఉద్యోగులు చెప్పారు. ముంబై, హైదరాబాద్, ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్, పుణే, కోల్‌కతా నగరాల్లో 28-55 సంవత్సరాల వయస్సు గల 748 మందికి పైగా కార్పొరేట్ ఉద్యోగులు ఈ సర్వేలో పాల్గొని తమ అభిప్రాయాలు షేర్ చేసుకున్నారు. అదనపు హెల్త్ ఇన్సూరెన్స్ కొనుగోలు చేయడానికి కుటుంబ రక్షణే బలమైన ప్రేరణగా నిలుస్తోంది. టాప్-అప్ ప్లాన్‌ను పరిశీలిస్తున్నప్పుడు తాము చూసే అత్యంత ముఖ్యమైన ఫీచర్లుగా ఎక్కువ బీమా మొత్తం, కుటుంబ సభ్యులకు కవరేజ్, ఉద్యోగం మారే సమయంలో కవరేజ్ కొనసాగింపు ఉండాలని కోరుకుంటున్నట్లు రెస్పాండెంట్లు పేర్కొన్నారు.

తెలంగాణలో సగం ఓట్లు పెండింగ్..

హైదరాబాద్, ఆగస్టు 20, (న్యూస్ పల్స్)తెలంగాణలో ఎన్నికల సంఘం ప్రత్యేక ఓటరు సవరణ అంటే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ాఎఖీ ఓ షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది. ాఎఖీ ముసాయిదా ప్రకటనలో ఏకంగా తెలంగాణలో ఇప్పటికే 73లక్షల ఓట్లను లో పెట్టారు. అంటే ఇప్పటికి వీటిని శాశ్వతంగా తొలగించినట్లే. ఈ జాబితాలో జూన్ నాటికి ఉన్న మొత్తం 3కోట్ల 38లక్షల 26వేల ఓటర్లలో 73లక్షల మందిని పర్మనెంట్‌గా తీసేశారంటే.. పోయిన ఓట్లు ఏకంగా 22శాతం. ఇక మిగిలింది.. 2కోట్ల 65లక్షలు మాత్రమే. మరో 93లక్షల ఓట్లను ఇంకా పెండింగ్‌లోనే ఉంచారు. ఇవన్నీ కూడా 2002 ఓటర్ జాబితాతో మ్యాపింగ్ కానివి.. లేదా ఇతర అనామలీస్ అంటే వాళ్లు చెప్పిన వాటికి అక్కడున్న వివరాలకు తేడాలు ఉన్నవి. అంటే డిజిటైజేషన్ అయిపోయిన ఓట్లలో ఇది 35శాతం. జూన్ 2026 నాటికి తెలంగాణలో మొత్తం ఓట్ల సంఖ్య 3,38, 26,244. ఓటర్ల జాబితాలో చాలా అవకతవకలున్నాయి. డూప్లికేట్ ఓటర్లున్నారు. కొంతమంది ఓట్లు మూడు నాలుగు చోట్ల కూడా ఉందనడానికి అనేక ఉదాహరణలున్నాయి. అంతే కాకుండా బయట నుంచి వచ్చిన అక్రమ వలసదారుల ఓట్లను కూడా తొలగించాలన్న ఉద్దేశ్యంతోనే ాఎఖీ నిర్వహించారు. అందుకే ఇందులో చాలా పకడ్బందీ నిబంధనలున్నాయి. 1987 కంటే ముందు పుట్టిన వాళ్లు వాళ్ల జన్మ ధృవీకరణ పత్రం..1987-2004 వరకూ పుట్టినవాళ్లకు వాళ్ల తల్లిదండ్రుల జన్మధృవీకరణ, ఆ తర్వాత జన్మించిన జెన్‌జీలకు వాళ్ల పేరెంట్స్‌తో పాటు..ఓటర్ల జన్మధృవీకరణ తప్పనిసరి చేశారు. అలాగే ఓటు నమోదు చేసుకుంటున్న చోట అక్కడ నివాసానికి సంబంధించిన డాక్యుమెంట్లను పక్కాగా అడిగారు. అవన్నీ అడిగిన తర్వాత చాలా ఓట్లు పోతాయి అనుకున్నారు కానీ.. ఏకంగా 73లక్షల ఓట్లు మాయం అయ్యాయి. ఇది 22శాతం. ఇక్కడితోనే ఆగలేదు.. తెలంగాణలో డిజిటైజేషన్ పూర్తియన ఓట్ల జాబితాలో 2,64,87,213 ఓట్లు ఉన్నాయి. ఇప్పుడు ఇవన్నీ కూడా పర్‌ఫెక్ట్ అని చెప్పడం లేదు ఈసీ. ఎందుకంటే ఇందులో కూడా 92,87,577 ఓట్లను విత్‌హెల్డ్‌లో ఉంచింది. అంటే వీళ్ల వాలిడేషన్ పూర్తికాలేదు. దాదాపు 93లక్షల

నాలుగో వంతు మాయం.

ఓట్లకు సంబంధించి మ్యాపింగ్‌లో వేరియేషన్స్, అలాగే వీళ్లు సమర్పించిన పత్రాల్లో ాఎఖీ 2002కు సరిపోకపోవడం వంటి కారణాలున్నాయి. డిజిటైజేషన్ పూర్తి అయిన దాంట్లో 35శాతం. ఇందులో ఎంత వరకూ పరిష్కరించి ఓకే చేస్తారో తెలీదు కానీ.. పూర్తిగా తొలగించిన ఓట్లు, సమస్యలు ఉన్న ఓట్లు మొత్తం కలిపి 1,66,26,812. అంటే జూన్ వరకూ ఉన్న మొత్తం సగం. (49శాతం)జాబితాలో శాశ్వతంగా లేకుండా పోయిన మొత్తం ఓట్లలో 43లక్షలు కోర్ అర్బన్ రీజియన్ అజఖీఇ పరిధిలో ఉన్నాయి. అంటే హైదరాబాద్ సహా మూడు జిల్లాలతో కూడా ప్రాతం. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ కలిపి 43లక్షల ఓట్లు ఇక్కడే పోయాయి. అంతే కాదు.. అభ్యంతరాలు, మ్యాపింగ్ సరిగ్గా అవ్వని ఓట్లు కూడా ఈ మూడు జిల్లాల్లో 39లక్షలు ఉన్నాయి. అంటే తెలంగాణలో పూర్తిగా పోయిన.. పూర్తిగా ఆమోదయోగ్యం కానీ.. కోటీ 60లక్షల ఓట్లలో 83లక్షలు కేవలం మూడు జిల్లాల పరిధిలో ఉన్నాయి.

కారణాలు ఇవేనా..?

ఈ స్థాయిలో కోర్ అర్బన్ ప్రాంతంలో ఓట్ల జాబితాలో సమస్యలు ఉండటానికి చాలా కారణాలు కనిపిస్తున్నాయి.

హైదరాబాద్ మెట్రో సిటీ అవ్వడం వల్ల తెలంగాణతో సహా ఇతర రాష్ట్రాల నుంచి ఇక్కడకు వచ్చిన వారు... పెద్ద సంఖ్యలో ఉన్నారు. వీరిలో చాలా మంది ాఎఖీ ప్రక్రియ వల్ల తమ ఓట్లను తమ ప్రాంతంలోనే రిజిస్టర్ చేసుకోవాలనుకుంటున్నారు.

ఆంధ్ర ప్రాంతంలో ఉన్నవారికి ఎక్కువ మందికి తెలంగాణ, ఆంధ్ర రెండు చోట్ల ఓట్లు ఉన్నాయి. ఇప్పుడు ఎక్కడైనా ఒక్క ఓటే ఉండే అవకాశం ఉండటంతో వీళ్లలో ఎక్కువ మంది తమ మూలాలు ఉన్న ప్రాంతంలో ఓట్లను ఎంపిక చేసున్నారు. తెలంగాణలో ఇతర జిల్లాల నుంచి హైదరాబాద్‌కు ఉపాధి కోసం వచ్చిన వాళ్లు కూడా తమ సొంత జిల్లాలో ఓట్లను కాపాడుకునేదుకు హైదరాబాద్‌లో ఓటును వదిలేశారు.

ఇక హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో చాలా మందికి సరైన పత్రాలు లేవు. అందుకే ఓటరు జాబితా రివిజన్‌లో ఎక్కువ మంది తిరిగి పత్రాలు ఇవ్వలేదు.

రాష్ట్రవ్యాప్తంగా 73లక్షల ఓట్లు తొలగిస్తే.. అందులో 19లక్షలు ఒక్క హైదరబాద్ జిల్లాలో (గ్రేటర్ హైదరాబాద్ కాదు..) ఉన్నాయి. పాతబస్తీ కవర్ అయ్యే హైదరాబాద్‌లో 47లక్షలకు పైగా ఓటర్లున్నారు. అందులో దాదాపు 40శాతం అంటే 19లక్షల మంది తిరిగి రిజిస్టర్ చేసుకోలేదు.

అలాగే ఇప్పుడు జాబితాలో ఉన్న ఓటర్లలో కూడా సమస్యలున్నాయి. వీళ్లంతా కూడా సర్‌లో పత్రాలు సమర్పించలేకపోయారు. పాతబస్తీ ప్రాంతం మొత్తం కవర్ అయ్యే హైదరాబాద్ జిల్లాలో 6,70వేల మందికి అనామలీస్ ఉంటే.. మరో 6లక్షలమందికి మ్యాపింగ్ లేదు.

ఇంకో ముఖ్యమైన విషయం ఏంటంటే.. ఈ ాఎఖీ ప్రక్రియ జరుగుతున్నప్పుడే.. కొత్త ఓటర్లు కూడా నమోదు చేసుకున్నారు. వాళ్ల సంఖ్య చేర్చిన తర్వాత కూడా నాలుగో వంతు ఓట్లు పోయాయి.

కాసులు కురిపిస్తున్న బోడె కాకరకాయలు

అదిలాబాద్, ఆగస్టు 20, (న్యూస్ పల్స్)ఆదిలాబాద్ జిల్లాలో బోడకాకర ఈ సీజన్‌లో మార్కెట్లో ఎక్కడ చూసినా కనిపిస్తోంది. రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌పై అమ్మకాలు చేస్తున్నారు. జిల్లాలోని భీంపూర్, జైనథ్, బేల, తలమడుగు, తాంసి, ఆదిలాబాద్ రూరల్ , మండలాల్లోని పలు అటవీ ప్రాంతాల్లో ఉట్నూర్ ఏజెన్స్ ప్రాంతంలో, అటూ కవ్వాల్ అభయారణ్యం అటవీ ప్రాంతాల్లో బోడ కాకర కాయలు విరివిగా దొరుకుతాయి. పక్కనున్న మహారాష్ట్ర సరిహద్దులోని మాండ్వి, కిన్వట్, బోరీ, పాంద్రకవడ, ఘాటంజి తదితర ప్రాంతాల్లోను ఎక్కువగా దొరుకుతాయి. ఇక్కడి ప్రాంతవాసులు సైతం ఆదిలాబాద్‌కు తీసుకొచ్చి మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారు. ఇవి కేవలం అటవీ ప్రాంతంలోనే కాదు దట్టమైన పొదల్లో, చెట్లకు అల్లుకొని ఉన్న తీగల్లోను ఈ బోడ కాకరకాయ పెరుగుతుంది. జూలై నుంచి ఆగస్టు, సెప్టెంబర్ నెల వరకు మాత్రమే ఇవి కాస్తాయి. బోడకాకర కాయలు సహజంగా లభిస్తాయి. ఇటీవల కురుస్తున్న వర్షాలతో జిల్లాలోని అటవీ ప్రాంతాల్లో బోడ కాకరలు ఎక్కువగా దొరుకుతున్నాయి. ఆదిలాబాద్ రైతు బజార్‌తోపాటు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్‌లపై అమ్మకాలు చేస్తున్నారు. అమ్మకాలు చేసే వారు ఎక్కువగా అడవుల్లో బుర్క పిట్టలు, ఇతర అడవి ప్రాంతాల వనరులపై ఆధారపడి జీవిస్తుంటారు. ఈ సీజన్‌లో మాత్రం బోడకాకరలను ఎక్కువగా వీరే తీసుకొస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో బోడకాకర కిలో రూ.200 ధర పలుకుతోంది. ఒక్క రోజు ఒక్కొక్కరు చొప్పున సుమారు వెయ్యి, నుంచి 2వేల వరకు అమ్మకాలు చేసి ఉపాధి పొందుతున్నారు. బోడకాకరను తెంపడం కొంచెం కష్టంగా ఉంటుంది. ఉదయం వేకువ జామున అడవుల్లోకి వెళ్ళి చెట్ల పొదల్లో విష కీటకాల నుంచి తమను తాము రక్షించుకుంటూ ఈ బోడ కాకరలను సేకరిస్తున్నామని రాథోడ్ వివరించారు. జిల్లాలో ఎక్కువగా అడవుల్లో తమ సామాజిక వర్గానికి చెందిన వారు బోడకాకర సేకరిస్తూ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆదిలాబాద్ మార్కెట్‌లో రూ.200కేజీ అమ్ముతున్నామన్నారు. వచ్చిన డబ్బులతో తమ కుటుంబం కోసం వివిధ అవసరాల కోసం ఉపయోగిస్తున్నామని, ఈ సీజన్‌లో మాత్రమే సెప్టెంబర్ వరకు దొరుకుతాయని అన్నారు.ప్రస్తుతం శ్రావణమాసం సందర్భంగా ఎక్కువగా అందరు మాంసాహారాన్ని మానేసి బోడ కాకరను తింటున్నారు. వానాకాలంలో చికెన్, మటన్ కంటే ఔషధ గుణాలున్న బోడ కాకరకాయ తింటే సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం తక్కువ అని డాక్టర్లు సైతం చెబుతుంటారు. చాలామంది శ్రావణమాసంలో మాంసాహారానికి దూరంగా ఉంటారు. ఈ బోడ కాకరకాయను కొన్ని ప్రాంతాల్లో ఆగాకర, బొంత కాకర, అడవి కాకర, వంటి పేర్లతో కూడా పిలుస్తారు. మరాఠీ, హిందీ భాషల్లో ఇక్కడి ప్రాంత వాసులు కర్టులే, కంటోలా అని పిలుస్తారు. సాధారణ కాకరకాయతో పోలిస్తే చిన్నగా, పైభాగంలో ముళ్లలాంటి పొరతో కనిపించే ఈ కూరగాయకు ఈ సీజన్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. రుచి మాత్రమే కాకుండా ఇందులో పలు రకాల పోషకాలు ఉండటం దీని ప్రత్యేకత. బోడ కాకరకాయలో పీచు, విటమిన్ ఏ, విటమిన్ సీ, విటమిన్ కె, పొటాషియం, మెగ్నీషియం, జింక్ వంటి పోషకాలు లభిస్తాయి. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్ లక్షణాలు కలిగిన ఫైటోన్యూట్రియెంట్లు కూడా ఉంటాయి. ఇవి శరీరంలో కణాలను దెబ్బతీసే ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను ఎదుర్కోవడంలో సహాయపడతాయి. ఈ బోడకాకరలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆహారం సులభంగా జీర్ణం కావడానికి, మలబద్ధకం వంటి సమస్యలు తగ్గడానికి పీచు సహాయపడుతుంది. తక్కువ కేలరీలు ఉండటం వల్ల బరువును నియంత్రించుకోవాలనుకునేవారు కూడా దీన్ని సమతుల్య ఆహారంలో భాగంగా తీసుకోవచ్చు. ఎక్కువ నూనెతో కాకుండా తక్కువ నూనెతో వండితే మరింత ఆరోగ్యకరమైన ఎంపికగా ఉంటుంది. వర్షాకాలంలో లభించే ఈ కూరగాయలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు ఉండటం వల్ల శరీర రోగనిరోధక వ్యవస్థకు అవసరమైన పోషకాలను అందించడంలో కూడా తోడ్పడుతుంది. చర్మ ఆరోగ్యానికి ఉపయోగపడే పోషకాలు ఇందులో ఉండటం మరో ప్రయోజనం.బోడ కాకరకాయతో పులుసు, కూర, వేపుడు, పొడి, బిర్యానీ వంటి వంటకాలు చేసుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాల కోసం ఎక్కువ నూనె, ఉప్పు కలపకుండా వండటం మంచిది. మధుమేహం లేదా బీపీకి మందులు వాడుతున్న వారు ఆహారంలో మార్పులు చేసే ముందు వైద్యుల సలహా తీసుకోవాలి. సరైన ఆహారం, వ్యాయామం, నిద్రతో పాటు ఇలాంటి సీజనల్ కూరగాయలను మితంగా తీసుకోవడం ఆరోగ్యకరమైన జీవనశైలికి ఉపయోగపడుతుంది.

నరకప్రాయం...ఈ రహదారి...

హైదరాబాద్, ఆగస్టు 20, (న్యూస్ పల్స్) విశ్వనగరంగా గ్లోబల్ మ్యాప్‌పై మెరుస్తున్న హైదరాబాద్‌లో ప్రయాణం రోజురోజుకూ సగటు పౌరుడికి ఒక నరకప్రాయ అనుభవంగా మారుతోంది. ఐటీ రంగానికి గుండెకాయ లాంటి గచ్చిబౌలి, మాదాపూర్ కారిడార్ల నుంచి జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వరకు ప్రయాణించాలంటే గంటల తరబడి రోడ్లపైనే నరకం చూడాల్సి వస్తోంది. ఇటీవల హెచ్-సిటీ ఫ్లైఓవర్ , అండర్‌పాస్ పనుల నెపంతో కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ పోలీసులు వన్-వే విధానాన్ని అమలులోకి తీసుకురావడం ఈ సమస్యను మరింత జటిలం చేసింది. పైలట్ డ్రైవ్‌లు పూర్తి చేశామని అధికారులు చెప్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రత్యామ్నాయ మార్గాల అవగాహన లేక, అశాస్త్రీయమైన డైవర్షన్ల వల్ల కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోతున్నాయి.మరోవైపు గచ్చిబౌలి, రాయదుర్గం, కొండాపూర్, బీహెచ్ఈఎల్, మియాపూర్ ప్రధాన రహదారులతో పాటు కనెక్టింగ్ రోడ్లు అన్నీ భారీ గోతులతో నిండిపోయాయి. వర్షాలు పడినప్పుడల్లా మోకాటి లోతు నీరు చేరడం, ఆ గుంతల్లో వాహనాలు చిక్కుకుపోవడంతో ఐటీ ఉద్యోగుల రాకపోకలు గంటల కొద్దీ ఆలస్యమవుతున్నాయి. సీఎస్ఆర్, మున్సిపల్ రోడ్డు మరమ్మతుల పేరుతో ప్రచారం జరుగుతున్నా, వాస్తవానికి జిహెచ్ఎంసి , సైబరాబాద్ అధికారుల మధ్య సమన్వయ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. పనుల ప్రక్రియ నెమ్మదిగా సాగడం, మరమ్మతులకు వాడే క్వాలిటీ మెటీరియల్ లోపించడం వల్ల వాన పడగానే వేసిన ప్యాచ్ వర్క్‌లు కొట్టుకుపోయి రోడ్లు మళ్లీ అధ్వానంగా తయారవుతున్నాయి.ఇంతటి తీవ్రమైన సమస్యను ప్రభుత్వం, సంబంధిత శాఖలు సమర్థవంతంగా హ్యాండిల్ చేయలేకపోవడానికి ప్రధానంగా సమన్వయ లేమి కారణం. ట్రాఫిక్ పోలీస్, జీహెచ్ఎంసీ, వాటర్ వర్క్స్, మంజీరా డిజైన్ టీమ్‌లు, రహదారుల నిర్మాణ సంస్థల మధ్య ముందస్తు ప్రణాళికలు ఉండటం లేదు. ఒకరు రోడ్డు వేస్తే, మరొకరు కేబుల్స్ లేదా పైప్‌లైన్ల కోసం దాన్ని తవ్వేస్తున్నారు. పైగా మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టేటప్పుడు వర్క్ స్పేస్ అంచనా వేసి రాత్రి వేళల్లో వేగంగా పనులు పూర్తి చేయాల్సి ఉండగా, పగటిపూట కూడా ఆంక్షలు విధించి సివిల్ వర్క్స్ సాగదీస్తుండటం వల్ల ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ కుదేలవుతోంది.రాజకీయంగానూ ఈ అంశం ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకుంటోంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఓటర్లు, ఐటీ రంగానికి చెందిన ప్రొఫెషనల్స్ ప్రభుత్వం అందించే మౌలిక వసతుల పట్ల అత్యంత సున్నితంగా ఉంటారు. ఒకవైపు పన్నులు చెల్లిస్తూ, మరోవైపు రోడ్లపై గంటల కొద్దీ వేచి చూడాల్సి రావడం వల్ల పరిపాలనా వైఫల్యం అనే ముద్ర బలంగా పడే ప్రమాదం ఉంది. ప్రతిపక్షాలు కూడా ఈ ట్రాఫిక్ కష్టాలను, వర్షాకాలంలో గుంతల రోడ్ల చిత్రాలను సోషల్ మీడియాలో హైలైట్ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడిని పెంచుతున్నాయి. ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించేందుకు సైబరాబాద్ పరిధిలోని ఐటీ కంపెనీలతో ప్రభుత్వం చర్చించి స్టాగర్డ్ వర్కింగ్ అవర్స్. హైబ్రిడ్ డ్రైవ్‌లను ప్రోత్సహించడంతో పాటు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్న సూచనలు ప్రజల నుంచి వస్తున్నాయి. హైదరాబాద్‌కు ట్రాఫిక్ అనేది కేవలం ఒక రవాణా సమస్య కాదు,అదినగరం ఆర్థిక పురోగతికి, గ్లోబల్ బ్రాండ్ ఇమేజ్‌కు ముడిపడి ఉన్నఅంశం.అధికారులు మసకబారిన పాత ప్రణాళికలను పక్కనపెట్టి, ప్రజా ప్రతినిధులు, పోలీసు శాఖ , సివిల్ ఇంజనీరింగ్ విభాగాలను ఒకే తాటిపైకి తెచ్చి యుద్ధప్రాతిపదికన స్పందించకపోతే.. ఈ ట్రాఫిక్ గందరగోళం ప్రభుత్వం పట్ల పట్టణ ప్రజల్లో తీవ్ర అసంతృప్తిగా రూపాంతరం చెందడం ఖాయం. భవిష్యత్ లో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చేయవచ్చు కానీ ఇప్పుడు ప్రజలు భరించలేనంతగా కష్టపడితే ప్రభుత్వానికే ఇబ్బంది.

సాగర్ రోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీకీ డైరక్ట్ వే...

నల్గొండ, ఆగస్టు 20, (న్యూస్ పల్స్) నాగార్జున సాగర్ రోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీకీ అనుసంధానించే 11.8 కి.మీ రహదారి నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. తక్కళ్లపల్లి, మేడిపల్లి గ్రామాల పరిధిలో ఇప్పటికే ఉన్న 6 కి.మీ రహదారిని రెండు లైన్లుగా విస్తరించగా.. మరో 5.8 కి.మీ మేర టీజీఐఐసీ సేకరించిన భూముల్లో కొత్త రోడ్డును నిర్మిస్తున్నారు. మె?త్తం 7 మీటర్ల వెడల్పుతో భారీ వాహనాలకు అనుకు?లంగా ఈ రోడ్డును తీర్చిదిద్దుతున్నారు. ప్రాజెక్టుకు రూ.30 కోట్లు కేటాయించారు. రానున్న వారం రోజుల్లోనే ఈ ప్రాజెక్టు పనులు పూర్తయ్యే ఛాన్సుంది.తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లతో పాటు ఫోర్త్ సిటీగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నారు. ఇప్పటికే అక్కడ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటితో పాటు పలు కార్యాలయాల పనులు మె?దలయ్యాయి. ఇక ఫ్యూచర్ సిటీని చేరుకునేందుకు ప్రత్యేకంగా రోడ్లు కూడా వేయిస్తున్నారు. ఫ్యూచర్ సిటీకి రవాణా సౌకర్యాలను మెరుగుపరిచే దిశగా తాజాగా మరో కీలక అడుగు పడింది. నాగార్జునసాగర్ రోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీ ప్రాంతాన్ని కనెక్ట్ చేసే రహదారి నిర్మాణ పనులు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయి. యాచారం మండలం తక్కళ్లపల్లి గేట్ నుంచి మేడిపల్లి సమీపం వరకు కొనసాగుతున్న ఈ పనులు పూర్తయితే ఫ్యూచర్ సిటీకి మరో రోడ్డు అందుబాటులోకి రానుంది. అక్కడ చేపట్టనున్న నిర్మాణాలు, మౌలిక వసతుల ప్రాజెక్టులకు అవసరమైన సామగ్రి రవాణా మరింత సులభతరం కానుంది.ప్రస్తుతం ఉన్న రోడ్డును ఆధునీకరించడంతో పాటు అవసరమైన చోట కొత్త రహదారిని అధికారులు నిర్మిస్తున్నారు. మొత్తం 11.8 కిలోమీటర్ల పొడవున ఈ మార్గాన్ని అత్యాధునికంగా డెవలప్ చేస్తున్నారు. యాచారం మండలం తక్కళ్లపల్లి, మేడిపల్లి గ్రామాల పరిధిలో ఇప్పటికే ఉన్న సుమారు 6 కిలోమీటర్ల పొడవైన ఒక వరుస రహదారిని రెండు వరుసలుగా విస్తరించారు. మరో 5.8 కిలోమీటర్ల మేర మేడిపల్లి నుంచి తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ సేకరించిన భూముల్లో కొత్తగా మరో రహదారిని నిర్మిస్తున్నారు.ఈ కొత్త రహదారి కోసం తక్కళ్లపల్లి, మేడిపల్లి గ్రామాల పరిధిలో రైతుల నుంచి సుమారు ఏడు ఎకరాల భూమిని అధికారులు సేకరించారు. మొత్తం రోడ్డును ఏడు మీటర్ల వెడల్పుతో నిర్మిస్తున్నారు. రానున్న కాలంలో ఫ్యూచర్ సిటీ పరిధిలో భారీ స్థాయిలో నిర్మాణాలు చేపట్టనున్న నేపథ్యంలో భారీ వెహికల్స్ సైతం సులభంగా రాకపోకలు సాగించేలా ఈ కొత్త రహదారి నిర్మాణానికి అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ అభివృద్ధిలో రోడ్లు, కనెక్టివిటీ కీలక మౌలిక వసతులుగా మారనున్నాయి. కొత్త పరిశ్రమలు, సంస్థలు, వాణిజ్య కార్యకలాపాలు, ఇతర నిర్మాణాలకు అవసరమైన సిమెంట్, ఉక్కు, యంత్ర సామగ్రి ఉండాల్సిన అవసరం ఉంది. ఈ నేపథ్యంలో నాగార్జునసాగర్ రోడ్డు నుంచి ఫ్యూచర్ సిటీ వైపు నిర్మిస్తున్న ఈ రోడ్డు కీలక రవాణా మార్గంగా ఉపయోగపడనుంది.ఈ రహదారి నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం సుమారు రూ.30 కోట్లు కేటాయించింది. తారు నిర్మాణ పనులను రెండు రోజుల క్రితమే ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు అనుకూలిస్తే రానున్న వారం రోజుల్లోనే పూర్తి స్థాయిలో పనులు పూర్తయ్యే అవకాశం ఉందని టీజీఐఐసీ జెడ్ఎం స్మరత్‌చంద్ర తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయాలన్న రేవంత్ సర్కార్ ప్రణాళికలో భాగంగా కనెక్టివిటీకి ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు.

కల్యాణలక్ష్మి షాదీముబారక్ పథకాన్ని కొనసాగించాలని ధర్నా..ఆర్డీవో కార్యాలయం వద్ద ఉద్రిక్తత



నాగర్ కర్నూల్ : కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మహా ధర్నా, భారీ ర్యాలీ నిర్వహించారు.మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డ బరువు కావద్దనే ఉద్దేశం తో ప్రవేశపెట్టిన పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి పథకానికి తోడుగా కొత్త జంటలకు తులం బంగారం ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీని నెరవేర్చకపోగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీగా చేరుకుని. ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చేందుకు కేవలం ఐదు మంది మాత్రమే వెళ్లాలంటూ పోలీసులు అడ్డుకోవడంతో కార్యకర్తలు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో కార్యకర్తలకు , పోలీసులకు తోపులాట జరిగింది. ఈ క్రమంలో స్థానిక సీఐ అశోక్ రెడ్డికి మర్రి జనార్దన్ మధ్య ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. పోలీసులు కాకి చొక్కా వేసుకుని కాంగ్రెస్ కార్యకర్తల మాదిరి పనిచేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.

పాకిస్తాన్‌కు గుణపాఠం.. ఢిల్లీలో పాక్ రాయబార కార్యాలయంపై బుల్డోజర్ యాక్షన్



పాకిస్తాన్‌కు భారత్ తగిన గుణపాఠం చెప్పింది. పాకిస్తాన్ చర్యకు ధీటుగా బదులిచ్చింది. ఇటీవల పాకిస్తాన్‌లోని భారత రాయబార కార్యాలయం వద్ద ఉన్న బారికేడ్లను పాక్ ప్రభుత్వం తొలగిస్తే.. ఇప్పుడు ఇండియా కూడా ఇక్కడ ఉన్న పాక్ రాయబార కార్యాలయం వద్ద బుల్డోజర్ చర్యకు దిగింది. పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో భారత రాయబార కార్యాలయం ఉంది.ఈ కార్యాలయం వద్ద ఉన్న సెక్యూరిటీ బారికేడ్లను ఇటీవల పాకిస్తాన్ ప్రభుత్వం తొలగించింది. ఇది జరిగి మూడు రోజులు అవుతోంది. దీంతో పాక్ చర్యకు భారత్ కూడా అదేరీతిలో బదులిచ్చింది. ఢిల్లీలోని పాకిస్తాన్ రాయబార కార్యాలయం వద్ద అదనంగా రక్షణ కోసం ఏర్పాటు చేసిన బారికేడ్లు, ట్రాఫిక్ బొల్లార్డ్స్ వంటి నిర్మాణాల్ని బుల్డోజర్‌తో కూల్చేసింది. పాక్ రాయబార కార్యాలయ కాంపౌండ్ పరిధిలోని అనేక అనవసర నిర్మాణాల్ని కూల్చివేసింది. ఇది పాక్ చర్యకు బదులుగా చేసినట్లుగానే భావించాలి. అయితే, ఇండియా, పాక్ చేసిన ఈ చర్యలు రెండు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు మరింత నెలకొనేందుకు దారితీసినవే.ఇప్పటికే రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్న సంగతి తెలిసిందే. గతేడాది పహల్గాం దాడి, అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో ఇరు దేశాల మధ్య వైరం మరింత పెరిగిన సంగతి తెలిసిందే. దీంతో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు దెబ్బతిన్నాయి. మరోవైపు ఇండియాలో అమెరికా రాయబారి సెర్గియో బుధవారం, గురువారం జమ్మూ కాశ్మీర్, శ్రీనగర్, లదాక్‌లలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సెర్గియో మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్.. భారత్‌లో అంతర్భాగమే అని, అది ఇండియాకు చాలా ముఖ్యమైన ప్రాంతం అన్నారు.అయితే, ఆయన వ్యాఖ్యలను పాకిస్తాన్ ఖండించింది. ఈ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేసిన పాక్.. ఇస్లామాబాద్‌లోని అమెరికా రాయబారికి సమన్లు జారీ చేసింది. ఇండియలో సెర్గియో గోర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పాకిస్తాన్‌లో ఉన్న అమెరికా రాయబారి నటాలి బాకర్‌కు పాక్ సమన్లు జారీ చేయడం విశేషం.

సీఐ రఘుపతి రెడ్డిని అర్జెంట్‌గా సస్పెండ్ చేయాలి : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని తెలిసిందే. కలెక్టరేట్ ముట్టడికి యత్నించిన విద్యార్థుల్లో ఇద్దరు విద్యార్థులను సీఐ రఘుపతి రెడ్డి గొంతు పట్టుకుని నెట్టేసిన విజువల్స్ పోలీసుల దౌర్జన్యాన్ని కండ్లకు కట్టినట్టు చూపిస్తున్నాయి. శక్తి స్కీమ్‌లో పాలిటెక్నిక్ కాలేజీని విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మద్దతు తెలిపారు.విద్యార్థుల పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. మహబూబాబాద్‌లో జాటోత్ రాజేష్ అనే పాలిటెక్నిక్ విద్యార్థి గొంతు పట్టి సీఐ రఘుపతి రెడ్డి దాడి చేశాడు. మీరు పీపుల్ ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటున్నారు కదా.. ఈ పీపుల్ ఫ్రెండ్లీ పోలిసింగ్ ఏమో కానీ మీరు మా పిల్లలను గొంతు పట్టి చంపే ప్రయత్నం చేసిన సీఐ రఘుపతి రెడ్డిని అర్జెంట్‌గా నస్పెండ్ చేయాలని నేను డీజీపీని డిమాండ్ చేస్తున్నానన్నారు.మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ కాలేజీ ఎదురుగా విద్యార్థులు చేస్తున్న ధర్నాకు సంఘీభావం తెలిపేందుకు వెళ్లి వ బీఆర్ఎస్వీ నాయకుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను, తుంగ బాలు విద్యార్థుల తరపున పోరాటం చేస్తుంటే.. బీఆర్ఎస్వీ నాయకులను అరెస్ట్ చేయడాన్ని మేం పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. తెలంగాణ ప్రజలు గుర్తు పెట్టుకోవాలి.



కల్తీ మద్యం తాగి ఏడుగురు మృతి..


30 మంది ఆసుపత్రిపాలు

గాంధీనగర్: మిథనాల్ కలిపిన కల్తీ మద్యం తాగి ఏడుగురు వ్యక్తులు మరణించారు. మరో 30 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో 12 మంది కల్తీ మద్యం వ్యాపారులను పోలీసులు అరెస్ట్ చేశారు. 21 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మద్యపాన నిషేధం అమలులో ఉన్న గుజరాత్‌లో ఈ సంఘటన జరిగింది. మంగళవారం సాయంత్రం భావనగర్ జిల్లాలోని ఒక గ్రామంలో మద్యం పార్టీ చేసుకున్న ఐదుగురు స్నేహితులు అస్వస్థతకు గురయ్యారు. పలు గ్రామాల ప్రజలతో పాటు భావ్‌నగర్ నగరంలోని పలు ప్రాంతాల



వారు కూడా నకిలీ మద్యం కారణంగా ఆసుపత్రిపాలయ్యారు.కాగా, మిథనాల్ కలిపిన కల్తీ మద్యం తాగి ఏడుగురు వ్యక్తులు మరణించగా, మరో 30 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు, జిల్లా అధికారులు అలెర్ట్ అయ్యారు. మరణించిన, చికిత్స పొందుతున్న రోగుల నుంచి సేకరించిన రక్త నమూనాల్లో విషపూరితమైన మిథనాల్ ఆనవాళ్లు కనిపించాయి. 'ఇండియన్-మేడ్ ఫారిన్ లిక్కర్' పేరుతో విక్రయించిన కల్తీ మద్యంపై దర్యాప్తు చేశారు.మరోవైపు మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన నరేంద్ర సింగ్ యాదవ్ అలియాస్ 'డాక్టర్' పర్యవేక్షణలో కల్తీ మద్యం వ్యాపారి గౌతమ్ సోలంకి ఇంట్లో విషపూరిత మద్యం తయారు చేసినట్లు పోలీసులు గుర్తించారు. సరస్, గణేష్, అమన్ అనే వ్యక్తులు మిథనాల్ కలిపిన మద్యం తయారీలో పాల్గొన్నట్లు దర్యాప్తులో బయటపడింది. నరేంద్ర సింగ్ యాదవ్ దానిని సేవించగా మరుసటి రోజు అతడి పరిస్థితి విషమించింది. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో కల్తీ మద్యం తయారీ గుట్టురట్టయ్యింది.ప్రధాన నిందితుడైన ఉజ్జయిన్‌కు చెందిన రయీస్, జుబేర్, గౌతమ్ సోలంకిలతో కలిసి ముడి పదార్థాలు తీసుకువచ్చినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ముగ్గురూ అహ్మదాబాద్‌లోని సర్ఖేజ్ నుంచి తెల్లటి ద్రవం, ఖాళీ సీసాలు, సీసా మూతలు, నకిలీ 'రాయల్ స్టాగ్' స్టిక్కర్లు, మిథనాల్ కొనుగోలు చేసి కల్తీ మద్యం తయారు చేశారు. విషపూరిత రసాయనాన్ని అసలైన మద్యంలా కనిపించేలా బాటిల్స్‌పై నకిలీ 'రాయల్ స్టాగ్' స్టిక్కర్లు అతికించారు.అయితే పోలీసులు స్వాధీనం చేసుకున్న కల్తీ మద్యం సీసాలలో 38.59 శాతం మిథనాల్, కేవలం 0.94 శాతం ఇథనాల్ ఉన్నట్లు గాంధీనగర్ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) నివేదికలో తేలింది. దీంతో అది సాధారణ మద్యం కాదని, అత్యంత విషపూరితమైన మిథనాల్ ఆధారిత మిశ్రమమని నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో గుజరాత్, మధ్యప్రదేశ్‌కు చెందిన 12 మంది కల్తీ మద్యం వ్యాపారులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ అధికారి తెలిపారు. 21 మంది నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

తల్లి కష్టాలను గుర్తు చేసుకున్న రాహుల్ గాంధీ.. సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు



సోనియా గాంధీ ఆత్మకథ 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' త్వరలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తన తల్లి సోనియా గాంధీ జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకుంటూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా భావోద్వేగ పోస్టు పెట్టారు. తన తండ్రి రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని ఈ పోస్టు షేర్ చేశారు. తల్లిని చూస్తూ ప్రస్తుతం తన తండ్రి గర్వపడుతుంటారని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ కూడా తన మనుసులో మాటను నెట్టింట పంచుకున్నారు.35 ఏళ్ల క్రితం తల్లిదండ్రులిద్దరినీ చివరిసారిగా చూశానని రాహుల్ గాంధీ భావోద్వేగానికి గురయ్యారు. 1991లో రాజీవ్ గాంధీ హత్యానంతరం సోనియా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నారంటూ భావోద్వేగానికి గురయ్యారు. సవాళ్లను హుందాగా ఎదుర్కొని అధిగమించారని ప్రశంసించారు. తమ తల్లి జీవితంలో ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితుల గురించి తనకు, తన సోదరి ప్రియాంకకు మాత్రమే తెలుసునని అన్నారు. వ్యక్తిగత విషయాల గురించి ఎప్పుడూ బహిరంగంగా పెద్దగా మాట్లాడని తన తల్లి ఆ విశేషాలను పుస్తక రూపంలో పంచుకునేందుకు ముందుకు రావడం చూసి తానెంతో గర్వపడుతున్నానని వ్యాఖ్యానించారు.తన తల్లిదండ్రులది అద్భుతమైన ప్రేమబంధమని ప్రియాంక గాంధీ వ్యాఖ్యానించారు. హృదయంలోని భావోద్వేగాలకు నిజాయతీతో అక్షర రూపం ఇచ్చిన తన తల్లిని చూస్తుంటే ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఎంతో సహృదయంతో వ్యవహరించే తన తల్లి అవసరమైన సందర్భాల్లో ధీరవనితగా మారిపోతుందని కూడా ప్రశంసలు కురిపించారు. ఇప్పటివరకూ సోనియా గాంధీని రాజకీయ నేతగా మాత్రమే చూసిన వారికి ఈ పుస్తకంతో ఆమె వ్యక్తిగత జీవితం గురించి తెలుసుకునే అవకాశం దక్కుతుందని అన్నారు. సోనియా గాంధీ జీవితం ఆమెకు దేశంపై కుటుంబంపై ఉన్న ప్రేమకు తార్కాణంగా నిలుస్తోందని వ్యాఖ్యానించారు. ఇక ఈ పుస్తకం నవంబర్ 10న విడుదల కానుంది.

జెన్ జీ పేరుతో బెదిరింపులా? వైరల్ వీడియోపై వీకే సింగ్ కీలక వ్యాఖ్యలు

లద్దాఖ్‌లోని మినామార్గ్ చెక్‌పోస్టు వద్ద ఓ పర్యాటకురాలు భద్రతా సిబ్బందితో వాగ్వాదానికి దిగిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వాహనాలను చాలాసేపు నిలిపివేయడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేస్తూ సిబ్బందిని ప్రశ్నించినట్లు వీడియోలో కనిపిస్తోంది. తాము జెన్ జీ తరానికి చెందినవారమని పేర్కొంటూ, ఇలాంటి పరిస్థితులను అంగీకరించబోమని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై మాజీ ఆర్మీ చీఫ్, కేంద్ర మాజీ మంత్రి జనరల్ వీకే సింగ్ స్పందించారు. సాయుధ బలగాలు దేశానికి రక్షణ కవచంలా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. సైనికులపై విమర్శలు చేసే ముందు అక్కడి పరిస్థితులు, వాస్తవాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా సైనికులపై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. దేశ రక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్న సైనికులకు ప్రజలు అండగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.లద్దాఖ్‌లోని మినామార్గ్ ప్రాంతంలో వాహనాలను గంటల పాటు నిలిపివేయడంతో పర్యాటకురాలు భద్రతా సిబ్బందిని ప్రశ్నించినట్లు సమాచారం. కుటుంబాలతో, చిన్న పిల్లలతో ప్రయాణిస్తున్న వాహనాలను ఎందుకు ఎక్కువసేపు ఆపారని ఆమె నిలదీసినట్లు వైరల్ వీడియోలో కనిపిస్తోంది.ఆ సమయంలో భద్రతా కాన్వాయ్ అక్కడికి చేరుకోవడంతో రహదారి పక్కకు వెళ్లాలని సిబ్బంది ఆమెకు సూచించినట్లు తెలుస్తోంది. దీంతో రహదారిని కేవలం వీఐపీ కాన్వాయ్ కోసం మాత్రమే నిలిపివేశారని ఆమె ఆరోపించినట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి పూర్తి వివరాలు, అధికారిక వివరణ ఇంకా స్పష్టంగా వెలువడాల్సి ఉంది. లద్దాఖ్‌లోని పర్వత ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణం, రహదారి పరిస్థితులు, భద్రతా కారణాల దృష్ట్యా వాహనాల రాకపోకలను నియంత్రించడం సాధారణమేనని అక్కడి అధికారులు పేర్కొన్నారు.వైరల్ వీడియోపై జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా కూడా స్పందించారు. గతంలో కొందరు రాజకీయ నాయకుల పిల్లలు తమ తండ్రి పేరు చెప్పి అధికారులను బెదిరించేవారని గుర్తుచేశారు. ఇప్పుడు 'మేము జెన్ జీ' అంటూ చెప్పడం మరో రకమైన బెదిరింపుగా మారిందంటూ ఆయన వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.




భాషను మార్చుకో..నోటిని అదుపులో పెట్టుకో : రేవంత్‌కు తలసాని హెచ్చరిక



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన భాష ను మార్చుకోవాలని, నోటిని అదుపులో పెట్టుకోవాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. బాధ్యత గల పదవిలో ఉంటూ గౌరవం, సంస్కారం లేకుండా నోటికొచ్చినట్లు మాట్లాడటం సిగ్గుచేటని విమర్శించారు.కరోనా సమయంలో సరిపడా ఆక్సిజన్, బెడ్ లు లేక ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్ అవసరాల కోసం ముందు చూపుతో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం సనత్ నగర్, అల్వాల్, కొత్తపేట ప్రాంతాలలో కార్పొరేట్ స్థాయి హాస్పిటల్స్ నిర్మాణ పనులు చేపట్టిందని వివరించారు. తమ ప్రభుత్వ హయాంలోనే 60 శాతం పనులు పూర్తయ్యాయి అనే విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు.సనత్ నగర్ టిమ్స్‌ను కట్టామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకోవడం అవివేకమని విమర్శించారు. హాస్పిటల్ లో అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించకుండా హడావుడిగా ప్రారంభించాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ సభలో అధికారిక కార్యక్రమం అనే సోయి లేకుండా వైద్యులు, నర్సింగ్ విద్యార్థుల ముందు ముఖ్యమంత్రి నోటికొచ్చినట్లు పచ్చి అబద్దాలు మాట్లాడారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి రిబ్బన్ కటింగ్ లు చేస్తున్నారని ఆరోపించారు.తమకు సంస్కారం అడ్డం వస్తుందని, లేదంటే మీకన్నా ఎక్కువ మాట్లాడగలమని చెప్పారు. ప్రజాపాలన అని ఒక వైపు ప్రచారం చేసుకుంటూ మరో వైపు నిర్బందాలు, అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.కమిషన్ ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం 22 ఏ తీసుకొచ్చిందని తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజల ఇండ్లు, ప్రయివేట్ భూములను 22 ఏ లో చేర్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 22 ఏ ను అడ్డం పెట్టుకొని భూముల యజమానులను భయపెట్టి 30 నుండి శాతం కమిషన్ లను వసూలు చేసిన మాట వాస్తవం కాదా? అని నిలదీశారు. ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం తప్పిదాలు చేసి అధికారులపై నెపం పెట్టి ప్రభుత్వం తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్లు నామన శేషుకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ డివిజన్ పార్టీ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, గుర్రం పవన్ కుమార్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసు దోషి సజ్జన్ కుమార్ మృతి.. తిహార్ జైల్లో కన్నుమూత

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవిస్తున్న కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్ (80) కన్నుమూశారు. ఢిల్లీలోని తీహార్ జైల్‌లో ఉన్న ఆయనను గురువారం సఫ్దర్‌జంగ్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆయన మరణించినట్టు వైద్యులు తెలిపారు. సజ్జన్ మృతికి గల కారణాలు ఆసుపత్రి వర్గాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 1984లో సిక్కు మతస్తులైన తన బాడీ గార్డుల చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ తరువాత ఢిల్లీ సహా ఉత్తరాదిన పలు ప్రాంతాల్లో సిక్కులపై భారీ స్థాయిలో మూక దాడులు జరిగాయి. ఇందుకు సంబంధించి కొన్ని కేసుల్లో సజ్జన్ కుమార్ దోషిగా తేలారు. ఈ దాడుల్లో సిక్కుల వ్యాపారాలు, నివాససముదాయాలపై దాడులు జరిగాయి. అనేక మంది కన్నుమూశారు. అధికారిక గణాంకాల ప్రకారం, నాటి దాడుల్లో 3 వేల పైచిలుకు మంది కన్నుమూశారు.పలామ్ కాలనీ ఏరియాలో జరిగిన ఐదుగురి హత్య ఉదంతంలో ఢిల్లీ హైకోర్టు సజ్జన్ కుమార్‌ను 2018లో దోషిగా తేల్చింది. యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఆ తరువాత ఢిల్లీ సారస్వత్ నగర్‌లో ఇద్దరు సిక్కుల హత్య కేసులో ఢిల్లీ హైకోర్టు 2025లో యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అయితే, ఢిల్లీలోని జనక్‌పురి, వికాస్‌పురి ప్రాంతాల్లో జరిగిన హింసాత్మక ఘటనల కేసులో మాత్రం సజ్జన్ పాత్రను నిరూపించే ఆధారాలు లేకపోవడంతో కోర్టులో విముక్తి లభించింది.జాట్ వర్గం కీలక నేత సజ్జన్ కుమార్ 1980ల్లో ఢిల్లీ రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషించారు. 1977లో స్థానిక కౌన్సిలర్‌గా కెరీర్ ప్రారంభించిన ఆయన ఆ తరువాత ఔటర్ ఢిల్లీ నియోజకర్గం నుంచి మూడు సార్లు ఎంపీగా గెలిచారు.



పాపం..వంశీమోహన్...కర్మ రిటర్న్స్

విజయవాడ, ఆగస్టు 20, ఉమ్మడి కృష్ణా జిల్లా రాజకీయాల్లో ఒకప్పుడు తిరుగులేని నాయకుడిగా, గన్నవరం నియోజకవర్గంలో చక్రం తిప్పిన మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పరిస్థితి ఇప్పుడు సొంత పార్టీలోనే అత్యంత దయనీయంగా మారిందనే చర్చ జోరందుకుంది. వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు విమానాశ్రయానికి వెళ్లిన వంశీకి అక్కడ విచిత్రమైన, అవమానకరమైన పరిస్థితి ఎదురైంది. విఐపీ విభాగానికి లేదా ప్రత్యేక పరిధికి అనుమతి దక్కకపోవడంతో, ఆయన సాధారణ కార్యకర్తలు, అభిమానులతో పాటు బారికేడ్ల వెనుక నిలబడాల్సి వచ్చింది. జగన్ బయటకు వచ్చే క్రమంలో ఆయన దృష్టిలో పడేందుకు మిగతా వారితో పాటు తోసుకుంటూ వెళ్లి పలకరించడానికి ప్రయత్నించిన దృశ్యాలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.ఒకప్పుడు నియోజకవర్గంలో సొంత ముద్ర వేసుకుని, అసెంబ్లీలోనూ బలమైన నేతగా నిలిచిన వంశీలాంటి సీనియర్ నేత.. ఈ రకంగా పలకరింపు కోసం నిలబడటం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వీడియోలు బయటకు రావడంతో సోషల్ మీడియా నెటిజన్ల నుంచి, ఆయన అభిమానుల నుంచి విభిన్న ప్రతిస్పందనలు వ్యక్తమవుతున్నాయి. గతంలో గన్నవరంలో ఒక వెలుగు వెలిగిన నాయకుడికి, ఈరోజు సొంత పార్టీ అధినేతను కనీసం గౌరవంగా పలకరించే వెసులుబాటు కూడా లేకపోవడం ఏంటి అంటూ పలువురు సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అతి రాజకీయాలే ఆయనను ఈ స్థితికి తెచ్చాయని విమర్శిస్తున్నారు.ఈ ఘటనతో వల్లభనేని వంశీ అనుచరులు, స్థానిక వైఎస్ఆర్సీపీ శ్రేణులు తీవ్ర అసంతృప్తితో గుసగుసలాడుతున్నారు. నియోజకవర్గ స్థాయిలో సుదీర్ఘకాలం కీలకంగా వ్యవహరించి, పార్టీ కోసం అనేక రకాల సవాళ్లను ఎదుర్కొన్న మాజీ ఎమ్మెల్యేలకు, సీనియర్ నాయకులకు కనీస ప్రాధాన్యత ఇవ్వకుండా ఈ రకంగా విమానాశ్రయం బయట రోడ్డుపై లేదా బారికేడ్ల వెనుక నిలబెట్టడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని వారు అభిప్రాయపడుతున్నారు. పార్టీ నాయకత్వమే ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, జగన్ను విడిగా కలిసే సమయాన్ని లేదా తగిన గౌరవాన్ని కల్పించి ఉండాల్సిందని స్థానిక నాయకత్వం బహిరంగంగానే పెదవి విరుస్తోంది. 2024 అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత వైఎస్ఆర్సీపీలో లీడర్షిప్ మేనేజ్మెంట్ స్పష్టంగా కనిపిస్తోంది. అధికారంలో ఉన్నప్పుడు నడిచిన వ్యవస్థ వేరు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు శ్రేణులను, సీనియర్ నేతలను గౌరవించుకునే విధానం వేరు. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం నిలబడిన మాజీ ఎమ్మెల్యేలను ఇలా సాధారణ కేడర్ తరహాలో నెట్టివేస్తే, రాబోయే రోజుల్లో మిగతా నేతల్లో కూడా నిరాశ పెరిగి పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. వంశీకి జరిగిన ఈ వీధి పరాభవం ద్వితీయ శ్రేణి నాయకుల్లో మానసిక స్థైర్యాన్ని దెబ్బతీసే అంశంగా మారింది. గన్నవరం రాజకీయంలో ఎంతో ప్రాబల్యం ఉన్న వల్లభనేని వంశీకి ఎదురైన ఈ అనుభవం.. వైఎస్ఆర్సీపీలో నేతలకు దక్కుతున్న ప్రాధాన్యతపై అనుమానాలు రేకెత్తిస్తోంది. కేవలం ప్రచారానికి, కార్యకర్తలను సమీకరించడానికే సీనియర్లను వాడుకుని, అధినేతను కలిసే సమయంలో సాధారణ జనంలా నిలబెట్టే సంస్కృతి తగదని సొంత పార్టీ నేతలే భావిస్తున్నారు.



కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలు

విజయవాడ, ఆగస్టు 20, ఏపీలో త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. మున్సిపల్ ఎన్నికలకు ఏపీ ప్రభుత్వం బుధవారం నాడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలంటూ జీవో జారీ చేసింది. దాంతో ఏపీలో 100 పట్టణ స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. 87 మునిసిపాలిటీ పాలక వర్గాల గడువు ఇప్పటికే పూర్తయింది. మరో 13 పాలకవర్గాల గడువు నవంబర్తో ముగియనుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు నిర్వహణకుగానూ ఏపీ ప్రభుత్వం, రాష్ట్ర ఎన్నికల సంఘంతో సమన్వయం చేసుకుంటోంది.కోర్టు కేసుల కారణంగా రాష్ట్రంలోని మరో 23 మున్సిపాలిటీలో ఎన్నికలు వాయిదా వేశారు. అర్బన్ మున్సిపాలిటీలు, పట్టణాల్లో బీసీలకు 33.33 శాతం రిజర్వేషన్తోనే ఎన్నికలు నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఇటీవల ఆమోదించిన బీసీ రిసర్వేషన్లు అమలు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్లో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ప్రత్యేక సమగ్ర సవరణ తుది జాబితాలతో కాకుండా 2025 నాటి ఓటర్ల జాబితాల ఆధారంగానే నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. అక్టోబరు 3న తుది జాబితాలు విడుదలయ్యే వరకు వేచి ఉంటే మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో తీవ్ర జాప్యం జరుగుతుందనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం అక్టోబరులోనే ఎన్నికలు నిర్వహించాలని భావిస్తుండటంతో, ఓటర్ల జాబితాల రూపకల్పనకు గాఇఅ నోటిఫికేషన్ (నెం.401/గాఇఅ-ఈ1/2026-1) జారీ చేసింది. మున్సిపాలిటీల్లో సెప్టెంబర్ 3 నాటికి, పంచాయతీల్లో ఆగస్టు 17 నాటికి ఓటర్ల జాబితాల ప్రచురణ పూర్తి చేయాలని స్పష్టం చేసింది. పంచాయతీల్లో పోలింగ్ కేంద్రాల ప్రక్రియను ఆగస్టు 21 నుంచి 31 వరకు పూర్తి చేయనున్నారు. అదనపు బ్యాలెట్ బాక్సుల సేకరణతో పాటు 45 రోజుల్లోగా సిబ్బంది శిక్షణ ప్రక్రియను పూర్తి చేసేలా ఈసీ ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది.ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం తెలిపింది. దీనిద్వారా రాష్ట్రంలో మేయర్, మున్సిపల్ చైర్మన్ల ఎంపికకు ఇకపై ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు అవకాశం లభించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న పరోక్ష ఎన్నికల విధానంలో మార్పులు తీసుకువస్తూ ప్రభుత్వం ఈ చట్ట సవరణను చేపట్టింది. ఈ బిల్లును పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ బుధవారం నాడు సభలో ప్రవేశపెట్టారు. శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. ఎన్నికల విధానానికి సంబంధించి కొన్ని చారిత్రక అంశాలను వెల్లడించారు. 1986 వరకు పరోక్ష ఎన్నికలు జరగగా, ఆ తర్వాత 1986 నుంచి 2005 వరకు ప్రత్యక్ష ఎన్నికల విధానం అమల్లో ఉండేదని గుర్తుచేశారు. అయితే 2005 నుంచి పరోక్ష ఎన్నికలు సాగుతున్నాయని, ప్రస్తుత సవరణ ద్వారా మళ్లీ ప్రత్యక్ష ఎన్నికల విధానానికి అవకాశం వచ్చిందన్నారు. ప్రజలు నేరుగా తమ నాయకుడిని ఎన్నుకోవడం వల్ల ఆ పదవుల్లో ఉన్నవారికి నమ్మకమైన ప్రజామోదం లభిస్తుందన్నారు. కౌన్సిలర్లు లేదా కార్పొరేటర్లపై ఆధారపడాల్సిన అవసరం ఉండకపోవడం వల్ల మేయర్, చైర్మన్లపై వారి అనవసర ప్రభావం ఉండదని స్పష్టం చేశారు.ఈ విధానం వల్ల వేగవంతమైన నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం దక్కుతుందని, నగరాలు, పట్టణాలలో అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన అమలు చేయవచ్చని మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, ప్రజా రవాణా, వ్యర్థాల నిర్వహణ, పట్టణ ప్రణాళిక వంటి మౌలిక వసతుల కల్పనలో దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి అమలు చేయడం సాధ్యమవుతుంది అన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు, సంస్థలతో మెరుగైన సమన్వయం సాధించి అభివృద్ధి పనులను వేగవంతం చేసేందుకు ఇది తోడ్పడుతుందని చెప్పారు.నగరాలు, పట్టణాల్లో పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు పరిశ్రమలు, పర్యాటక రంగాలను ప్రోత్సహించేందుకు ప్రత్యక్షంగా ఎన్నికైన మేయర్ లేదా చైర్మన్కు పూర్తి వెసులుబాటు ఉంటుందని మంత్రి నారాయణ వివరించారు. ప్రత్యక్ష ఎన్నికల వల్ల అనవసర రాజకీయ ప్రభావం తగ్గి, ప్రజల నుంచి నేరుగా ఎన్నికైన నేతలు పట్టణాభివృద్ధిపైనే ప్రధానంగా దృష్టి సారిస్తుందన్నారు. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల పరిధిలోని అన్ని వర్గాల ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ సానుకూల ప్రయోజనాలన్నింటినీ దృష్టిలో ఉంచుకునే చట్ట సవరణ తెచ్చామని వివరించడంతో, బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. దాంతో ఇకపై మేయర్, మున్సిపల్ చైర్మన్ల ఎన్నిక ప్రత్యక్ష ఎన్నికల విధానంలో జరగనుంది.

దసరాలో లోకల్ సందడి

విశాఖపట్టణం, ఆగస్టు20, ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో భారీ ఎన్నికల సమరానికి తెరలేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం అత్యంత వేగంగా అడుగులు వేస్తోంది. బీసీ రిజర్వేషన్ల సమగ్ర అధ్యయనం కోసం వేసిన డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చింది. అయితే ఆ నివేదికలో సిఫారసు చేసిన దాని కన్నా ఎక్కువగా బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు ఖరారు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మరోవైపు సెప్టెంబర్ మొదటి వారంలోనే వార్డుల వారీగా తుది ఫొటో ఓటర్ల జాబితాలను ప్రచురించాలని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేతా ఆదేశించడంతో కౌంట్డౌన్ ప్రారంభమైంది. అంతా అనుకున్నట్లు సాగితే సెప్టెంబర్ చివరి వారం నుంచి అక్టోబర్ నెలల మధ్యలో ఏపీ అంతటా స్థానిక ఎన్నికల హడావుడి రావడం ఖాయంగా కనిపిస్తోందిఈసారి ఎన్నికల నిర్వహణలో అత్యంత ఆసక్తికరమైన అంశం ఓటర్ల జాబితా ఎంపిక. ఓటర్ల జాబితా సవరణ సుదీర్ఘ ప్రక్రియ వల్ల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కాకుండా ఉండేందుకు 2025 నాటి స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రాతిపదికన ఎన్నికలకు వెళ్లాలని ఎస్ఈసీ వ్యూహాత్మకంగా నిర్ణయించింది. పోలింగ్ కేంద్రాల పునర్వ్యవస్థీకరణ, సవరణలతో పాటు ఇప్పటికే బీసీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ను మించి దాదాపు 34% వరకు బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ సాంకేతిక, పరిపాలనా ముందడుగులు పరిశీలిస్తే ఎన్నికలను మళ్లీ వాయిదా వేసే ఉద్దేశంలో ప్రభుత్వం లేదని స్పష్టమవుతోంది.కూటమి ప్రభుత్వానికి ఈ స్థానిక ఎన్నికలు తమ రెండు సంవత్సరాల పరిపాలనా పనితీరుకు, ప్రజాదరణకు మొదటి అధికారిక టెస్ట్ లాంటివి . సాధారణంగా అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన భారీ విజయం తర్వాత వచ్చే స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూల వేవ్ ఉండటం సహజం. మరోవైపు, పరాజయం నుంచి బయటపడే ప్రయత్నం చేస్తున్న వైఎస్సార్ సీపీకి ఈ స్థానిక సమరం ఊపిరి పీల్చుకునే అత్యంత కీలకమైన వేదిక. ప్రతిపక్ష హోదా కూడా దక్కని స్థితిలో ఉన్న వైసీపీ, స్థానిక సంస్థల ద్వారా క్షేత్రస్థాయి క్యాడర్లో మళ్లీ ఉత్సాహం నింపాలని భావిస్తోంది. గత ప్రభుత్వంలో క్షేత్రస్థాయిలో ఉన్న స్థానిక ప్రజాప్రతినిధుల బలంతో పాటు,వైసీపీ శ్రేణులు కనీసం వార్డు, పంచాయతీ స్థాయిలో పట్టు నిలుపుకోగలిగితే పార్టీకి కొత్త పునాది లభిస్తుంది. అందువల్లే, ప్రభుత్వం ఎంత వేగంగా ఎన్నికలకు వెళ్లినా వైసీపీ కూడా వెనకడుగు వేయకుండా పోరుకు సిద్ధమవుతోంది.ఎన్నికల వ్యూహాల పరంగా చూస్తే.. స్థానిక పోరులో పార్టీ గుర్తుపై జరిగే మున్సిపాలిటీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ పోల్స్ ఒకెత్తయితే, పార్టీ గుర్తులేని ఎన్నికలు మరొకెత్తు. పంచాయతీ ఎన్నికల్లో గ్రామాల్లో ఉండే పాత కక్షలు, వర్గపోరు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ రకమైన రాజకీయ సమీకరణాల్లో అధికార కూటమి మధ్య సీట్ల సర్దుబాటు కొన్ని చోట్ల క్షేత్రస్థాయిలో నాయకుల మధ్య సమన్వయ పరీక్షగా మారే ప్రమాదం కూడా ఉంది. దీన్ని వైకాపా తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేసే అవకాశం లేకపోలేదు. సెప్టెంబర్, అక్టోబర్ నెలలు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పూర్తి రాజకీయ వేడిని నింపబోతున్నాయి. పొలిటికల్ అట్మాస్ఫియర్ అంతా గ్రామ సర్పంచ్ నుండి మున్సిపల్ చైర్మన్ల దాకా ఆశావాహుల హడావుడితో మారబోతోంది. ఒకవైపు ప్రభుత్వం తన ఆధిపత్యాన్ని దిగువ స్థాయి దాకా విస్తరించాలని భావిస్తుంటే, మరోవైపు ఉనికి చాటుకోవడానికి వైసీపీ పోరాడుతోంది. కాబట్టి రాబోయే రెండు నెలలు ఏపీ వ్యాప్తంగా సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యల చుట్టూ తిరిగే ఓట్ల పోరాటం అత్యంత ఉత్కంఠభరితంగా సాగడం ఖాయం.

వెనక్కి వచ్చేస్తున్న గుంటూరు మిర్చి



గుంటూరు, ఆగస్టు 20, మన గుంటూరు మిర్చి విదేశాల్లో ఉన్న గిరాకీని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే, అదంతా అప్పుడు.. ఇప్పుడు విదేశాలకు వెళ్లిన మన మిర్చి తిరిగి వెనక్కి వచ్చేస్తోంది. దానికి అసలైన కారణం రసాయనాలు ఎక్కువగా వాడటం. పురుగుమందు అవశేషాలు ఎక్కువగా ఉండటంతో చైనా, శ్రీలంక వంటి దేశాలు మన మిర్చి ఉన్న కంటైనర్లను తిరిగి పంపించేసింది. ఇలాంటి సమయంలో రైతులు పాటించాల్సిన కొన్ని సూచనలను లాంఫాం శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. సేఫ్ కెమికల్స్ వాడితే విదేశాల్లో డిమాండ్ వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.గుంటూరు మిర్చికి ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఒకప్పుడు ఈ మిర్చి కోసం విదేశీయులు కూడా పోటీపడేవారు. అయితే, ఇటీవల కాలంలో గుంటూరు మిర్చి ఏ దేశానికి వెళ్లిన తిరిగి మనకే వస్తుంది. దానికి అసలైన కారణం రసాయనాలు వాడటం. రసాయన అవశేషాలు.. అఫ్లాటాక్సిన్.. తేమశాతం ఎక్కువగా ఉందన్న కారణాలతో మిర్చిని తిరస్కరిస్తున్నాయి. ఇటీవల చైనా, శ్రీలంక దేశాలు మిరప కంటైనర్లను వెనక్కి తిరిగి పంపించాయి. ఇంకొన్ని దేశాలయితే ఆంక్షలు విధిస్తున్నాయి. ఇలాంటి సమయంలో మిర్చికి మంచి డిమాండ్ రావాలంటే లాంఫాం శాస్త్రవేత్తలు కొన్ని సూచనలు అందజేస్తున్నారు.ప్రస్తుతం మిర్చికి చీడపీడలు ఎక్కువగా పడుతుండటంతో రసాయనాలు వాడాలని రైతులు అంటున్నారు. అయితే, రసాయనాలు వాడకుండా కూడా మిర్చికి మంచి దిగుబడి తీసుకురావొచ్చని నిపుణులు చెబుతున్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించాలని సూచిస్తున్నారు. మిరపకు సోకే పరుగులు, తెగుళ్ల వ్యాప్తిని తొలి దశలోనే గుర్తించి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని చెబుతున్నారు.లింగాకర్షక బుట్టలు, పక్షి స్థావరాల ఏర్పాటుతో పాటు పంటలో అక్కడక్కడ బంతి, ఆముదం మొక్కలను ఎర పంటలుగా వేయాలని చెబుతున్నారు. ఒకవేళ రసాయనాలు వాడాల్సి వస్తే సేఫ్ కెమికల్స్ చల్లుకోవాలని సూచించారు. కాయలు కోయడానికి 25 రోజుల ముందుగా మాత్రమే రసాయనాలు చల్లాలని, దీని వల్ల పంటలో రసాయన అవశేషాల ప్రభావం చాలా వరకు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు.పంట కోతకి వచ్చినప్పుడు పూర్తిగా కాయ పండిన తర్వాతే కోసి ఆరబెట్టాలని, అప్పుడు మాత్రమే అమ్మకానికి సిద్ధం చేసుకోవాలని చెప్పారు. కోల్డ్ స్టోరేజ్లో నిల్వ చేసేటప్పుడు కాయలను బాగా ఎండేలా చూడాలంటూ లాంఫామ్ శాస్త్రవేత్తలు వివరించారు.మన దగ్గర పండే మిరప సుమారు 30 శాతానికి పైగా ఎగుమతి అవుతుంది. చైనా, బంగ్లాదేశ్, శ్రీలంక, సింగపూర్, మలేషియాతో పాటు మిడిల్ ఈస్ట్ ప్రాంతాల్లో మన మిరపకు మంచి డిమాండ్. ఈ దేశాలన్నీ తమకు దిగుమతి అయ్యే పంటలో రసాయనాలు తక్కువగా ఉండేలా ఆహార ప్రమాణాలు సవరించాయి. మన మిరప రైతులు కూడా వాటికి తగ్గట్టుగానే సేంద్రియ పద్ధతుల్లో పండిస్తే మంచి గిరాకీ వచ్చే అవకాశం ఉంది

బొత్స అనూష పొలిటికల్ ఎంట్రీ...

విజయనగర్, ఆగస్టు 20, మాజీ మంత్రి, వైసీపీ నేతబొత్స సత్యనారాయణ కుమార్తె అనూష రాజకీయ రంగ ప్రవేశంపై క్లారిటీ వచ్చింది. బుధవారం రోజు మీడియాతో చిట్చాట్ సందర్భంగా తన వారసురాలి రాజకీయ రంగ ప్రవేశంపై బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్య లు చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కుమార్తె అనూష పోటీ చేస్తుందని బొత్స సత్యనారాయణ వెల్లడించారు. విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికల్లో అనూషను బరిలోకి దింపనున్నట్లు తెలిపారు. ఎన్నికలు ఏ పద్ధతిలో జరిగినా, పోటీ చేయడం పక్కానని క్లారిటీ ఇచ్చారు. దీంతో బొత్స కుటుంబం నుంచి మరో తరం పొలిటికల్ ఎంట్రీకి ముహూర్తం ఖరారైందని రాజకీయ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.మరోవైపు బొత్స అనూష వైద్య విద్యను అభ్యసిస్తున్నారు. ఇప్పటికే అడపాదడపా రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొంటూ.. పొలిటికల్ ఎంట్రీకి సిద్ధమవుతున్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి అనూష బరిలోకి దిగుతూ ఉండటంతో విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ ఎన్నికలు ఈసారి మరింత ఆసక్తికరంగా మారాయి. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు, మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్ర పాలిటిక్స్లో బొత్స కుటుంబం సుమారు నాలుగు దశాబ్దాలుగా కీలక పాత్ర పోషిస్తోంది. 1978లో విద్యార్థి నేతగా బొత్స సత్యనారాయణ రాజకీయ ప్రస్థానం మొదలైంది. ఆ తర్వాత విజయనగరం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షుడు అయ్యారు. 1999లో కాంగ్రెస్ తరుపున బొబ్బిలి ఎంపీ అయ్యారు. ఆ తర్వాత చీపురుపల్లి అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన బొత్స సత్యనారాయణ.. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గాల్లో పనిచేశారు. ఏపీసీసీ అధ్యక్షుడిగానూ వ్యవహరించారు.2014లో రాష్ట్ర విభజన తర్వాత వైసీపీలో చేరిన బొత్స.. జగన్ మంత్రివర్గంలోనూ పనిచేశారు. బొత్స సత్యనారాయణ సతీమణి బొత్స ఝాన్సీ కూడా రాజకీయాల్లో రాణించారు. రెండుసార్లు విజయనగరం జెడ్పీ ఛైర్ పర్సన్గా, ఓసారి విజయనగరం ఎంపీగా వ్యవహరించారు. బొత్స సత్యనారాయణ సోదరుడు బొత్స అప్పలనరసయ్య 2019 ఎన్నికల్లో గజపతినగరం నుంచి వైసీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు బొత్స కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వస్తున్న నాలుగో వ్యక్తిగా బొత్స అనూష నిలవనున్నారు.

గుంటూరు నగరంలో ట్రాఫిక్ నియంత్రణపై సమన్వయ సమావేశం

అనధికార పార్కింగ్పై కఠిన చర్యలు

ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల సమన్వయంతో చర్యలు

గుంటూరు , నగరంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, అనధికార పార్కింగ్ను నియంత్రించడం, వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టే అంశాలపై గురువారం టూరు ట్రాఫిక్ డివిస్పి ఆఫీసులో సమన్వయ సమావేశం నిర్వహించారు.గుంటూరు టౌన్ ట్రాఫిక్ డివిజన్ డీఎస్పీ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ, వెస్ట్ ట్రాఫిక్ సీఐలు, ట్రాఫిక్ ఎస్ఐలు పాల్గొని నగరంలోని ప్రధాన రహదారుల్లో నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యలు, అనధికార పార్కింగ్పై సమీక్షించారు. ప్రధానంగా గుర్తించిన ప్రాంతాల్లో కాలేజీ బస్సులు, గూడ్స్ టెంపోలు, ప్రైవేట్ అంబులెన్సులు, ట్రావెల్ బస్సులు, కార్లు, క్రేన్లు, జేసీబీలు, ఇసుక లోడ్ వాహనాలు తదితర వాహనాలను రహదారులపై అనధికారికంగా నిలిపి ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.అదేవిధంగా అంబులెన్సుల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, హోటళ్ల ముందు ట్రావెల్ కార్లు, ఇతర వాహనాలను అస్తవ్యస్తంగా పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.గుంటూరు నగరంలోని ప్రధాన రహదారులపై వాహనాల పార్కింగ్ కారణంగా ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడకుండా ట్రాఫిక్ పోలీసులు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు.??ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నగరంలో వాహనాల రాకపోకలు సాఫీగా సాగేందుకు అనధికార పార్కింగ్పై కఠిన చర్యలు చేపట్టడంతో పాటు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

విద్యార్థులకు ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం.

- జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్పై విద్యార్థులకు అవగాహన.

- పాదచారుల భద్రత, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన

.- ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు భద్రతకు సహకరించాలని సూచన.

తిరుపతి 20 : తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు, తిరుపతి రామచంద్ర నగర్లోని చైతన్య టెక్నో స్కూల్లో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు జీబ్రా క్రాసింగ్, ట్రాఫిక్ సిగ్నల్స్, పాదచారుల భద్రత, రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిర్వహణ చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. రహదారులపై ప్రయాణించే సమయంలో ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఇతరులకు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.ట్రాఫిక్ పోలీస్ ఇన్స్పెక్టర్ ఎ. సంజీవకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన పెంపొందించుకొని, సురక్షితమైన రహదారి ప్రయాణానికి సహకరించాలని పోలీసులు సూచించారు.

అప్పన్న కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలి

విజయవాడ,గల్లంతైన మత్స్యకారుడు అప్పన్న ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు హోంమంత్రి అనిత ఆదేశించారు. ఈ నెల 16న వేటకు వెళ్లిన 8 మంది మత్స్యకారుల్లో ఒకరు గల్లంతు అయ్యారు. మత్స్యశాఖ, మెరైన్ పోలీసులు, కోస్ట్ గార్డు సమన్వయంతో విస్తృతంగా గాలింపు చేపట్టాలని హోంమంత్రి అనిత సూచించారు. సముద్రంలో వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రత విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలి. బాధిత మత్స్యకార కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది.. గాలింపు చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని అన్నారు.


స్పోర్ట్స్ స్కాన్

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్: క్వార్టర్ ఫైనల్‌కు ట్రీసా-గాయత్రి జోడీ



ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్లు ట్రీసా జాలీ-గాయత్రి గోపిచంద్ సంచలనం సృష్టించారు. గురువారం జరిగిన మహిళల డబుల్స్ రౌండ్ ఆఫ్ 16లో జపాన్ జంట రెన్ ఇవానగా- కీ నకనిషిపై 21-16, 21-12 తేడాతో వరుస గేమ్‌ల్లో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లారు. దీంతో భారత జోడీ పతకానికి మరింత చేరువైంది.ప్రపంచ ర్యాంకింగ్స్‌లో 39వ స్థానంలో ఉన్న గాయత్రి-ట్రీసా జోడీ ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. ట్రీసా తన పవర్‌ఫుల్ జంప్ స్మాష్‌లతో ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేయగా.. గాయత్రి ఫ్రంట్ కోర్టులో అద్భుతంగా ఆడి పాయింట్లను సెట్ చేసింది. వీరిద్దరి కోర్టు రొటేషన్స్ కూడా ప్రత్యర్థి జోడీకి ఇబ్బందులు కలిగించాయి. మ్యాచ్ మధ్యలో లైన్ కాల్స్ విషయంలో అంపైర్‌తో భారత ఆటగాళ్లకు స్వల్ప వాగ్వాదం జరిగింది. షటిల్‌ను ఉద్దేశపూర్వకంగా కొట్టినందుకు ట్రీసాకు ఎల్లో కార్డు కూడా లభించింది. అయితే కోచ్ పుల్లెల గోపీచంద్ సూచనలతో గాయత్రి?ట్రీసా ప్రశాంతంగా వ్యవహరించి మ్యాచ్‌పై దృష్టి పెట్టారు.క్వార్టర్ ఫైనల్లో భారత జోడీ చైనాకు చెందిన ప్రపంచ నంబర్ 4 జియా యి ఫాన్?జాంగ్ షు షియాన్‌తో తలపడనుంది. ఇప్పటివరకు ఈ చైనా జోడీతో గాయత్రి?ట్రీసా మూడు సార్లు తలపడగా.. ఒక్కసారి కూడా గెలుపు రుచి చూడకపోవడం గమనార్హం. అయితే ప్రస్తుత ఫామ్‌ను కొనసాగించి విజయం సాధిస్తే భారత జోడీ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం ఖాయం చేసుకుంటుంది. దాంతోపాటు చైనాతో ఓటముల పరంపరకు కూడా తెర పడినట్లు అవుతుంది.భారత మహిళల డబుల్స్‌లో ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకం సాధించిన చివరి జోడీ జ్వాలా గుత్తా-అశ్విని పొన్నప్ప. 2011లో వారు ఈ ఘనత సాధించారు. గాయత్రి-ట్రీసా క్వార్టర్ ఫైనల్లో గెలిస్తే, ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించిన రెండో భారత మహిళల డబుల్స్ జోడీగా చరిత్ర సృష్టిస్తారు. శుక్రవారం జరిగే క్వార్టర్ ఫైనల్‌లో చైనా జోడీని ఓడిస్తే గాయత్రి గోపీచంద్?ట్రీసా జాలీ భారత బ్యాడ్మింటన్ చరిత్రలో మరో అరుదైన అధ్యాయాన్ని లిఖించనున్నారు.

పుట్టిన తేదీ మార్పుపై ఆరోపణలు.. చిక్కుల్లో పడిన బీసీసీఐ చీఫ్ మిథున్ మన్హాస్



బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ చిక్కుల్లో పడ్డారు. జూనియర్ స్థాయి క్రికెట్ సెలక్షన్‌లో ఎంపికయ్యేందుకు పుట్టిన తేదీ మార్చినట్లు ఆయనపై ఆరోపణలు వస్తున్నాయి. దీనికి సంబంధించి జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ మాజీ జాయింట్ ఆనరరీ సెక్రెటరీ సుదర్శన మోహతా ఫిర్యాదు చేశారు. దీంతో జమ్మూలోని స్థానిక రైల్వే మేజిస్ట్రేట్ కోర్టు ప్రాథమిక విచారణకు ఆదేశించింది. సెప్టెంబర్ 3లోగా పూర్తి నివేదిక సమర్పించాలని పోలీసులకు తెలిపింది.మిథున్ మన్హాస్ తన క్రికెట్ కెరీర్‌లో వివిధ దశల్లో వేర్వేరు పుట్టిన తేదీలను సమర్పించారన్నది ఫిర్యాదులోని ప్రధాన ఆరోపణ. ముఖ్యంగా జూనియర్ స్థాయి క్రికెట్‌కు ఉపయోగించిన పుట్టిన తేదీ, పాఠశాల రికార్డుల్లో ఉన్న తేదీకి భిన్నంగా ఉన్నట్లు సమాచారం. జమ్ములోని మహారాజా హరి సింగ్ అగ్రికల్చర్ కాలేజియేట్ స్కూల్ రికార్డుల ప్రకారం.. మిథున్ మన్హాస్ పుట్టిన తేదీ 1977 డిసెంబర్ 9గా ఉండగా.. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వెబ్‌సైట్‌లో 1979 అక్టోబర్ 12గా నమోదై ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కోర్టు ఆదేశాల మేరకు పోలీసులు నిర్వహించే ప్రాథమిక విచారణలో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. అయితే ఈ వ్యవహారంపై మిథున్ మన్హాస్ అధికారికంగా స్పందించలేదు.జమ్మూకశ్మీర్ క్రికెట్‌లో వయసు, అర్హతకు సంబంధించిన ఆరోపణలు కొత్తేమీ కావన్న వాదనలు వినిపిస్తున్నాయి. గతంలోనూ ఓ జమ్మూకశ్మీర్ క్రికెటర్‌పై జూనియర్ క్రికెట్ అర్హతకు సంబంధించి వయసు విషయంలో ఆరోపణలు వచ్చినట్లు సమాచారం. ఈ వ్యవహారం జమ్మూకశ్మీర్ పోలీసుల క్రైమ్ బ్రాంచ్ వరకు వెళ్లి, ఆరోపణలను పరిశీలించిన అనంతరం ఎఫ్ఐఆర్ కూడా నమోదైనట్లు తెలుస్తోంది. అయితే ఆ కేసును అనంతరం జమ్మూ క్రికెట్ అసోసియేషన్ తరపున అప్పటి ఓ సీనియర్ సబ్ కమిటీ సభ్యుడు ఉపసంహరించుకున్నట్లు సమాచారం. ఆ తర్వాత అదే క్రికెటర్ తిరిగి జమ్మూకశ్మీర్ క్రికెట్ వ్యవస్థలో కనిపించడం చర్చకు దారితీసింది.

శ్రీలంకపై ఘన విజయం.. డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ స్థానం ఇదే!

గాలే వేదికగా శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో భారత జట్టు 165 పరుగుల తేడాతో అద్భుత విజయం సాధించింది. 372 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక చివరి రోజు ఆటలో 206 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లలో యువ స్పిన్నర్ మానవ్ సుతార్ అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 6/55తో చెలరేగిన సుతార్, మ్యాచ్ మొత్తంలో 10/131 వికెట్లు పడగొట్టి భారత్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.ఈ భారీ విజయం సాధించినప్పటికీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) పాయింట్ల పట్టికలో భారత్ తన స్థానాన్ని మెరుగుపరచుకోలేకపోయింది. గత



వారం డార్విన్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్ విజయం సాధించడంతో, వారు నాలుగో స్థానంలో కొనసాగుతున్నారు. ప్రస్తుత డబ్ల్యూటీసీ 2025-27 సైకిల్‌లో శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని భారత జట్టుకు ఇంకా 8 టెస్టులు మిగిలి ఉన్నాయి. ఆగస్టు 23 నుంచి కొలంబో వేదికగా జరిగే రెండో టెస్టుతో పాటు, నవంబర్‌లో న్యూజిలాండ్‌తో రెండు టెస్టులు, తదుపరి స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది.ఆడిన 10 టెస్టుల్లో నాలుగింటిలో ఓటమి చవిచూసిన టీమిండియాకు ఇకపై ప్రతి మ్యాచ్ నాకౌట్ లాంటిదే. ఎలాంటి పెనాల్టీ పాయింట్లు లేకుంటే, భారత్ తన మిగిలిన 8 టెస్టుల్లో 7 గెలిస్తే 68.52 శాతంతో (ఖఅు) మెరుగవుతుంది. ఒకవేళ 6 విజయాలు, 2 ఓటములు నమోదైతే ఆ శాతం 62.96కి పడిపోతుంది. ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్ ప్రతి మ్యాచ్‌లోనూ అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

బౌలింగ్‌లో జడేజా ప్రభావం తగ్గిపోయింది.. అశ్విన్ సంచలన వ్యాఖ్యలు



భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇటీవలి కాలంలో బంతితో జడేజా ప్రభావం తగ్గిందని, అతడి పాత్రలో మార్పు వచ్చిందని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరిగిన తొలి టెస్టులో భారత్ 165 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇందులో మానవ్ సుతార్ 10 వికెట్లతో సత్తా చాటగా.. జడేజా 4 వికెట్లు తీశాడు. ఆ మ్యాచ్ అనంతరం అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. జడేజా-సుతార్ పూర్తిగా భిన్నమైన బౌలర్ల అని పేర్కొన్నాడు.'జడేజా, సుతార్ పూర్తిగా భిన్నమైన బౌలర్లు. సుతార్ బలం అతడి చేతి నుంచి బంతి వచ్చే విధానంలో ఉంటుంది. జడేజా మాత్రం వికెట్లను లక్ష్యంగా చేసుకుని తన స్టాక్ బాల్స్‌తో నియంత్రణ సాధిస్తాడు. అయితే ఇటీవలి కాలంలో బంతితో జడేజా ప్రభావం తగ్గింది. ఇప్పుడు అతడు అటాకింగ్ స్పిన్నర్ కాదు. బంతితో అనుభవాన్ని అందించే బ్యాటర్‌గా అతడి పాత్ర మారింది. ఇది చెడ్డ విషయం కాదు. మరోవైపు మానవ్ సుతార్ తొలి రెండు టెస్టుల్లోనే వికెట్లు తీయగల సత్తా తనకు ఉందని నిరూపించుకున్నాడు. ప్రత్యర్థి బ్యాటర్లు ఏం చేయబోతున్నారో అంచనా వేసి అందుకు తగ్గట్టుగా బౌలింగ్ చేయడం సుతార్ ప్రత్యేకత. వికెట్లు తీయడానికి బంతి చేతి నుంచి ఎలా వస్తుందన్నదే ముఖ్యం కాదు. దాన్ని ఎలా ఉపయోగిస్తారు, ఫీల్డింగ్‌ను ఎలా ఏర్పాటు చేస్తారు అనేదే కీలకం. తొలి రెండు టెస్టుల్లో సుతార్ తన నైపుణ్యాలను అద్భుతంగా ప్రదర్శించాడు. భారత స్పిన్ బౌలింగ్ భవిష్యత్తుకు అతడు చాలా ముఖ్యమైన ఆటగాడు' అని అశ్విన్ అన్నాడు.గాలే టెస్టులో భారత జట్టు ప్రదర్శనను కూడా అశ్విన్ ప్రశంసించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 450కిపైగా పరుగులు చేసినప్పుడే శ్రీలంకకు మ్యాచ్ కష్టంగా మారిందని చెప్పాడు. అయితే యువ శ్రీలంక జట్టు మంచి పోరాటం చేసిందని పేర్కొన్నాడు. భారత ఆటగాళ్లలో దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్ బ్యాటింగ్‌ను అశ్విన్ ప్రత్యేకంగా ప్రస్తావించాడు. అయితే మ్యాచ్‌లో అందరి దృష్టినీ ఆకర్షించింది మాత్రం మానవ్ సుతార్ అని తెలిపాడు.

ఐపీఎల్ కోసం సహజ శైలిని మార్చుకోవద్దు.. మానవ్ సుతార్‌కు పుజారా సూచన



శ్రీలంకతో తొలి టెస్టులో భారత యువ స్పిన్నర్ మానవ్ సుతార్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. గాలే వేదికగా జరిగిన మ్యాచ్‌లో తొలి ఇన్సింగ్స్‌లో 4, రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్లతో.. మొత్తంగా 10 వికెట్లు తీసి జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకపై తొలి టెస్టులో భారత్ 165 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. జూన్‌లో అఫ్గానిస్థాన్‌పై టెస్టు అరంగేట్రం చేసిన సుతార్‌కు.. ఇది రెండో టెస్టు మ్యాచ్ మాత్రమే. తొలి మ్యాచ్‌లోనే ఐదు వికెట్ల ప్రదర్శనతో సత్తా చాటిన మానవ్ సుతార్.. ఇప్పుడు శ్రీలంకపై చెలరేగి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఈ నేపథ్యంలో భారత మాజీ క్రికెటర్ ఛతేశ్వర్ పుజారా.. సుతార్‌కు కీలక సూచన చేశాడు.'యువ ఆటగాళ్లు పొట్టి ఫార్మాట్ ఆడాలని కోరుకోవడం సహజమే. అయితే మానవ్ సుతార్‌ను టెస్టు క్రికెట్ కోసం కాపాడుకోవాలి. ఐపీఎల్‌లో అవకాశం వస్తే ఆడొచ్చు. కానీ అందుకోసం తన బలాలను, సహజ శైలిని మార్చుకోవద్దు. మానవ్ సుతార్ బంతికి మంచి ఫ్లైట్ ఇస్తాడు. కొంచెం నెమ్మదిగా బౌలింగ్ చేయడానికి కూడా అతడు వెనకాడడు. అదే అతడి బలం కూడా. టెస్టు క్రికెట్‌లో ఈ లక్షణాలు ఉన్న ప్లేయర్ అవసరం. ఐపీఎల్ కోసం సహజ ప్రతిభను మార్చుకోవద్దు. ఐపీఎల్ ఆడటాన్ని నేను ఎప్పుడూ వ్యతిరేకించను. కానీ టెస్టు క్రికెట్‌లో తన ప్రత్యేకతను కోల్పోకూడదు' అని పుజారా సూచించాడు.రాజస్థాన్‌కు చెందిన మానవ్ సుతార్ ఇప్పటివరకు ఐపీఎల్‌లో ఐదు మ్యాచ్‌లు ఆడి రెండు వికెట్లు తీశాడు. ప్రస్తుతం శుభ్‌మన్ గిల్ నేతృత్వంలోని గుజరాత్ టైటాన్స్ జట్టులో అతడు సభ్యుడిగా ఉన్నాడు. గాలే టెస్టులో 10 వికెట్ల ప్రదర్శనతో సుతార్ టెస్టు క్రికెట్‌లో తన స్థానాన్ని మరింత బలపరుచుకున్నాడు. తన సహజ బౌలింగ్ శైలిని కొనసాగిస్తే భారత టెస్టు జట్టులో అతడు కీలక స్పిన్నర్‌గా ఎదిగే అవకాశాలు ఉన్నాయంటూ మాజీ క్రికెటర్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

నేర్చుకునేందుకు సీనియారిటీ అడ్డు కాదు: కేఎల్ రాహుల్

శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో 165 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 10 వికెట్లు సాధించిన యువ స్పిన్నర్ మానవ్ సుతర్ టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతడి పాటు బ్యాటింగ్ విభాగంలో దేవదత్ పటిక్కల్, కేఎల్ రాహుల్ అద్భుతంగా రాణించి.. భారత్ విజయంలో తమవంతు పాత్ర పోషించారు. మ్యాచ్ అనంతరం టీమిండియా డ్రెసింగ్ రూమ్ పరిస్థితులపై తాజాగా రాహుల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా డ్రెస్ రూమ్ చాలా ఆహ్లాదకరంగా ఉంటుందని, ఇక్కడ నేర్చుకోవడంలో సిగ్గు, అహంభావం వంటివి లేవని తెలిపాడు.మీడియాతో రాహుల్ మాట్లాడుతూ...'దేవదత్ పడిక్కల్, మానవ్ సుతార్ వంటి యువ ఆటగాళ్లు తక్కువ సమయంలో అద్భుత ప్రదర్శన చేసి.. మంచి గుర్తింపు సంపాదించడం చూసి ఒక సీనియర్ ఆటగాడిగా నేను ఎంతో సంతోషించాను. భారత డ్రెస్సింగ్ రూమ్ ఒక స్వేచ్ఛా యుతమైన వాతావరణంగా ఉంటుంది. ఇక్కడ ఆటగాళ్లు స్వేచ్ఛగా మాట్లాడటానికి, వారి అభిప్రాయాలను వ్యక్తపర్చడానికి అవకాశం ఉంటుంది. ఎన్ని మ్యాచులు ఆడినమనే దానితో సంబంధం లేకుండా తోటి ఆటగాళ్లకు సహాయం చేయడం ప్రతి ప్లేయర్ బాధ్యత అని నేను భావిస్తున్నాను' అని రాహుల్ అన్నాడు.'కొన్ని సందర్భాల్లో మా జట్టులో సీనియర్ ప్లేయర్లు, తక్కువ మ్యాచులు ఆడిన జూనియర్ ఆటగాళ్లు ఉంటారు. ఆ సమయంలో 'నేను నీ దగ్గర ఏమీ నేర్చుకోవాల్సిన అవసరం లేదు' అని సీనియర్ ఆటగాళ్లు , 'అతను చాలా టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు కాబట్టి నేను వెళ్లి అతనితో మాట్లాడలేను' అని యువ ఆటగాళ్లు ఏదైనా చెప్పేందుకు సంకోచించరు. మా ఆటగాళ్ల మధ్య ఎటువంటి సిగ్గు లేదా అహంభావం ఉండేవి కావు. అందుకే మా డ్రెస్సింగ్ రూమ్ ఎల్లప్పుడూ స్వేచ్ఛగా ఉండేది. ఆటగాళ్లు పరస్పరం నేర్చుకుంటూ ఉంటారు' అని తెలిపాడు. ఆటగాళ్లు నేర్చుకునే ప్రక్రియను కొనసాగించడానికి సీనియారిటీ అడ్డంకి కాదని రాహుల్ పేర్కొన్నాడు.



సినిమా

కట్టలు తెంచుకున్న రోమాన్స్ ..హుషారు పిట్టలు !



యువతరమే లక్ష్యంగా తీర్చిదిద్దిన తాజా చిత్రం 'హుషారు పిట్టలు'. ఏషియన్ సురేశ్ ఫిల్మ్స్ లాంటి పెద్ద సంస్థ దీన్ని స్వయంగా విడుదల చేస్తుండటం.. ప్రేక్షకుల దృష్టి ఈ సినిమాపై పడింది. రవి (అన్ష్) టాపర్. టెన్త్‌లో స్కూల్ ఫస్ట్. చదువు తప్ప మరో ధ్యాస లేని ఆ కుర్రాడిని.. ఊళ్లోని బాలు గ్యాంగ్ అశ్లీల వీడియోలు చూపించి చెడగొడుతుంది. దీంతో పుస్తకాల్ని పక్కకు పెట్టేసి అమ్మాయిల్ని పడేసే పనిలో పడతాడు. ఈ క్రమంలోనే అదే ఊరిలో ఉండే చిట్టి (వాసవి గణెళిశన్)ని ఇష్టపడతాడు. అప్పటికే అతనిపై ఆకర్షణతో ఉన్న ఆమె కూడా అతడికి దగ్గరవుతుంది. పరిపక్వత లేని ఆ వయసులో వాళ్లిద్దరూ హద్దులు దాటేస్తారు. ఓరోజు అలా కలిసి ఉండగా తల్లిదండ్రులకు దొరికిపోతారు. మరి ఆ తర్వాత ఏమైంది? తమ పిల్లల్ని అలా చూడకూడని స్థితిలో చూసిన ఆ తల్లిదండ్రులు ఏమైపోయారు? ఆ బాధని గుండెల్లో దాచుకుని ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకున్నారు? ఓవైపు అమ్మానాన్నల వ్యతిరేకతను.. సమాజం నుంచి ఎదురయ్యే ఛీత్కారాలను ఎదుర్కొంటూ ఆ జంట తమ ప్రేమ కోసం ఏం చేశారు? దాని వల్ల వాళ్ల జీవితాల్లో చోటు చేసుకున్న పరిణామాలేంటి? ఆఖరికి వాళ్లు ఒక్కటయ్యారా.. లేదా? చిన్న వయసులో తెలిసీ తెలియక చేసిన తప్పు వల్ల ఆఖరికి వాళ్ల జీవితాలు ఎలా మారాయి? అన్నది మిగిలిన కథ. ఇది యువతరం లక్ష్యంగా రూపొందిన సినిమా. టీజర్.. ట్రైలర్‌లతోనే ఈ చిత్ర కంటెంట్ ఏంటి? ఎంత బోల్డ్‌గా ఉంటుందనే దానిపై స్పష్టత ఇచ్చేశారు. 'బస్ స్టాప్', 'ఈరోజుల్లో..' లాంటి చిత్రాల ఛాయల్లోనే సాగుతుంది. సినిమాలో సింహభాగం అడల్ట్ కంటెంట్‌తో నవ్వులు పంచి.. ఆఖరిలో ఎమోషనల్ టచ్‌తో చిన్న సందేశం ఇచ్చి ప్రేక్షకుల్ని థియేటర్ నుంచి బయటికి పంపుతుంది. ఇది పిల్లలతో పాటు తల్లిదండ్రులు చూడాల్సిన చిత్రమే అయినప్పటికీ.. ఆ అడల్ట్ కంటెంట్‌ని స్వీకరించే సాహసం చేస్తారా అన్నది సందేహమే. నాయకా నాయికల పాత్రల పరిచయం.. ఒకరిపై ఒకరికి ఆకర్షణ.. ఫోన్ ముచ్చట్లు.. హద్దులు దాటి దగ్గరయ్యేందుకు చేసే ప్రయత్నాలు.. కథలో సంఘర్షణని రగిలించేలా ఉంటాయి. అంత వరకు చాటుమాటుగా సాగిన రవి – చిట్టీల వ్యవహారం ఇంటిదాకా చేరడంతో ద్వితీయార్ధం ఆసక్తికరంగా మొదలవుతుంది. కాకపోతే ఆయా సన్నివేశాలన్నీ ఊహలకు అందేలా ఉంటాయి. ఇక ఎప్పుడైతే వీళ్లు రెడ్ హ్యాండెడ్‌గా ఇంట్లో వాళ్లకి దొరికిపోతారో అక్కడి నుంచి కథ సీరియస్ టోన్‌లోకి టర్న్ తీసుకుంటుంది. రవి – చిట్టి తప్పటడుగులు వేయడం వెనకున్న కారణాల్ని బలంగా చెప్పే ప్రయత్నం చేశారు. పిల్లలు ఎదురుగా తల్లిదండ్రులు చేసే పనులు వాళ్ల వ్యక్తిత్వాలపై ఎలాంటి ప్రభావం చూపిస్తాయి.. అతి గారాబం.. తప్పుడు స్నేహాలు, సెల్ ఫోన్ వాడకం వాళ్లని ఎలా తప్పుడు దారుల్లో నడిచేలా పురిగొల్పుతాయన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. పరిణతి లేని ప్రేమికుల్లా ఆ రెండు పాత్రల్లో అన్ష్, వాసవి సహజమైన నటనతో ఆద్యంతం అలరించారు. రొమాంటిక్ సీన్స్ తో పాటు భావోద్వేగ భరిత సన్నివేశాల్లోనూ మెప్పించారు. ముఖ్యంగా చిట్టి పాత్రలో వాసవి చెప్పే డైలాగ్స్.. శైలు పాత్రని ఇబ్బంది పెడుతూ తను చేసే హంగామా యువతకి బాగా వినోదాన్ని పంచిస్తుంది. కథానాయిక తండ్రి పాత్రలో గోవర్ధన్, హీరో తల్లిదండ్రులుగా సునీత, రమేష్ ఆకట్టుకుంటారు. ఇది తెలిసిన కథే అయినా.. యువతరాన్ని ఆకట్టుకునేలా మలచడంలో దర్శకుడు విజయం సాధించాడు.

ఓటీటీ బాటపట్టిన చెన్నై లవ్ స్టోరీ



కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ ప్రధానపాత్రల్లో తెరకెక్కిన చిత్రం 'చెన్నై లవ్‌స్టోరీ' ఓటీటి బాట పట్టింది. రవి నంబూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి యూత్‌కు కనెక్ట్ అయింది. ఇప్పుడీ ప్రేమకథ ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. సోనీలివ్ వేదికగా ఆగస్టు 21 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతోపాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో అందుబాటులోకి రానున్నట్లు సంస్థ అధికారికంగా తెలిపింది. కథేంటంటే..: నివి (శ్రీ గౌరీ ప్రియ) తను ప్రేమించిన అబ్బాయి అజయ్ (త్రిగుణ్)తో కలిసి పెళ్లికి సిద్ధమవుతుంది. కానీ, తీరా ముహూర్త సమయానికి పెళ్లి పీటలెక్కాల్సిన ఆ కుర్రాడు తాను మరో అమ్మాయిని ప్రేమించానని చెప్పి.. బ్రేకప్ చెప్పి వెళ్లిపోతాడు. ఆమెని ఆ బాధ నుంచి బయట పడేసేందుకు మిత్రులు చెన్నైకి తీసుకెళ్లినా ఏ మార్పూ రాదు. పైగా ప్రేమ విఫలమైన బాధలో దేవదాసులా మందుకు బానిసవుతుంది. అలాంటి సమయంలో ఆమె ఉంటున్న ఇంట్లోకి స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) అడుగు పెడతాడు. అతనొక అనాథ. దర్శకుడవ్వాలన్న ఆశతో చెన్నైలోకి అడుగు పెట్టిన అతనికి.. నివి ఫ్రెండ్స్ గ్యాంగే ఆశ్రయమిస్తారు. మొదట్లో స్టీవెన్ చేసే పనులు నివికి చిరాకు తెప్పించినా.. క్రమంగా అతని మాటలు, చేతలు తనలో మార్పు తెస్తాయి. ఈ క్రమంలోనే బ్రేకప్ బాధ నుంచి బయటపడి.. స్టీవెన్‌కి దగ్గరవుతుంది. మళ్లీ ఆమెలో ప్రేమ చిగురిస్తుంది. మరి ఆ తర్వాత వాళ్లిద్దరి ప్రయాణం ఎలా సాగిందనేది కథ.

డిసి సక్సెస్‌తో మైత్రీమూవీ మేకర్స్ విజయోత్సవ వేడుక



టాలెంటెడ్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డిసి' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన విజయాన్ని సొంతం చేసుకుని దూసుకుపోతోంది. ఈ సినిమా సాధించిన సంచలన విజయంతో చిత్ర పరిశ్రమలో ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే ఈ సినిమా సాధించిన సక్సెస్ నేపథ్యంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మోస్ట్ అవేటెడ్ పాన్-ఇండియా ప్రాజెక్ట్ 'ఎఎ23' టీమ్ మరియు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ అధినేతలు డైరెక్టర్ లోకేష్ కనగరాజ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. 'డిసి' మూవీ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను పురస్కరించుకుని చిత్ర యూనిట్ ఘనంగా వేడుకలు నిర్వహించింది. ఈ సెలబ్రేషన్స్‌కు సంబంధించిన ప్రత్యేక ఫొటోలను మైత్రి మూవీ మేకర్స్ సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. 'డిసి చిత్రానికి అఖండ విజయం అందించినందుకు అభినందనలు లోకేష్ కనగరాజ్. ఇప్పుడు ఎఎ23 వంతు! అంటూ మైత్రీ రాసుకోచ్చింది. ప్రస్తుతం డీసీ సక్సెస్ మూడ్‌లో ఉన్న లోకీ త్వరలోనే 'ఎఎ23' ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నాడు.

చెన్నై లవ్ స్టోరీ' మూవీ ఆగస్టు 21 నుంచి సోనీ లివ్‌లో



ఫస్ట్ లవ్‌ను సరికొత్తగా ఆవిష్కరిస్తూ, హృదయాన్ని హత్తుకునే కథనంతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న 'చెన్నై లవ్ స్టోరీ' ఇప్పుడు డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ఈ రొమాంటిక్ డ్రామా ఆగస్టు 21న సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుంది. హృదయాన్ని హత్తుకునే కథనం, మనసుకు హాయినిచ్చే సంగీతం, ఆకట్టుకునే నటీనటుల పెర్ఫార్మెన్స్‌తో థియేటర్లలో ప్రేక్షకులను మెప్పించిన ఈ సినిమా రూ.60 కోట్లకు పైగా గ్రాస్‌ను సాధించింది. ఇప్పుడు దేశవ్యాప్తంగా ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.


రవి నంబూరి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రానికి రవి నంబూరి, సాయి రాజేష్ నీలం స్క్రీన్‌ప్లే అందించారు. సాయి రాజేష్ కథను అందించగా.. అమృత ప్రొడక్షన్స్, మాస్ మూవీ మేకర్స్ బ్యానర్లపై ఎస్‌కేఎన్, సాయి రాజేష్ నీలం ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో కిరణ్ అబ్బవరం, శ్రీ గౌరీ ప్రియ ప్రధాన పాత్రల్లో నటించారు.

చెన్నై సిటీ బ్యాగ్రౌండ్‌లో రూపొందిన ఈ కమింగ్ ఆఫ్ ఏజ్ రొమాంటిక్ డ్రామా ఇద్దరు యువ హృదయాల చుట్టూ తిరుగుతుంది. ఫస్ట్ లవ్‌లోని ఉత్సాహం, అమాయకత్వం, ప్రేమలో ఎదురయ్యే బాధలను దాటుకుంటూ వారు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తారు. ఈ క్రమంలో ఒకరినొకరు తెలుసుకోవడంతో పాటు.. ఎదిగే క్రమంలో తమను తాము తెలుసుకోవడం కూడా అంతే ముఖ్యమని తెలుసుకుంటారు.

ఓటీటీ ప్రీమియర్‌పై హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడుతూ.. "ఫస్ట్ లవ్‌తో ముడిపడిన అమాయకత్వం, ఉత్సాహం, భావోద్వేగాలను ఎంతో అందంగా చూపించిన సినిమా 'చెన్నై లవ్ స్టోరీ'. అందుకే ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకమైనది. ప్రేక్షకులు సినిమాపై చూపించిన ప్రేమ, ఆదరణ మా అందరి జర్నీని ఎంతో మధురమైన జ్ఞాపకంగా మార్చాయి. ఇప్పుడు సోనీ లివ్ ద్వారా ఈ కథ వివిధ ప్రాంతాలు, భాషలకు చెందిన ప్రేక్షకుల ముందుకు డిజిటల్ ప్రీమియర్‌గా రాబోతుండటం ఎంతో ఆనందంగా ఉంది. సినిమాలోని పాత్రలకు ప్రేక్షకులు కనెక్ట్ అవుతారని, తమ ప్రేమ, ఎదుగుదల రోజులను మరోసారి గుర్తు చేసుకుంటూ సినిమాను ఆస్వాదిస్తారని ఆశిస్తున్నాను. ఈ సినిమాను ఎంత ఎంజాయ్ చేస్తూ తెరకెక్కించామో.. ప్రేక్షకులు కూడా అంతే ఆనందంగా చూస్తారని కోరుకుంటున్నాను" అన్నారు.

హీరోయిన్ శ్రీ గౌరీ ప్రియ మాట్లాడుతూ.. "మన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని ఓ అందమైన దశను, మన ఫస్ట్ లవ్‌ను గుర్తు చేయడమే 'చెన్నై లవ్ స్టోరీ' సినిమాలోని ప్రత్యేకత. థియేటర్లలో సినిమాకు ప్రేక్షకుల నుంచి లభించిన స్పందన ఎంతో అద్భుతంగా ఉంది. అందుకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఇప్పుడు సోనీ లివ్‌లో ఈ సినిమా స్ట్రీమింగ్‌కు కానుండటం హ్యాపీగా ఉంది. కొత్త ప్రేక్షకులకు ఈ సినిమా చేరువ కావడంతో పాటు.. వారి జ్ఞాపకాల్లో, చర్చల్లో కూడా 'చెన్నై లవ్ స్టోరీ' ఓ భాగం అవుతుందని ఆశిస్తున్నాను. ఈ సినిమాను చూస్తూ ప్రేక్షకులు నవ్వుతూ, ఆనందిస్తూ.. మా ప్రయాణాన్ని ఇంత ప్రత్యేకంగా మార్చిన ప్రతీ భావోద్వేగాన్ని ఫీల్ అవుతారని అనుకుంటున్నాను" అన్నారు.

విజయ్ రణబాలి నుంచి పోస్టర్ విడుదల



స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న భారీ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'రణబాలి' సినిమా నుంచి మేకర్స్ ఒక పవర్‌ఫుల్ పోస్టర్‌ను విడుదల చేశారు. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం 1854-1878 కాలంలో రాయలసీమ నేపథ్యంలో బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగే చారిత్రక పోరాటం ఆధారంగా రూపుదిద్దుకుంటోంది. 'మరపురాని చరిత్రలోని అత్యంత సాహసోపేతమైన అధ్యాయం అనే ట్యాగ్‌లైన్‌తో ఈ పోస్టర్ హైలైట్ అవుతోంది. ఈ పోస్టర్‌లో విజయ్ దేవరకొండ రక్తం, మట్టితో కూడిన యుద్ధ వీరుడి రూపంలో కనిపిస్తున్నారు. ఆయన పొడవుగా ఉన్న జుట్టు, మీసం, ఒంటిపై గాయాలు ఈ పాత్ర తీవ్రతను తెలియజేస్తున్నాయి. జాతీయ జెండా ఆయన భుజంపై ఒక యోధుడి కవచంలా కప్పబడి ఉంది. దీనికి ఉన్న రక్తపు మరకలు స్వాతంత్ర్య పోరాటంలోని త్యాగాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఇక ప్రస్తుతం ఇందుకు సంబంధించిన లుక్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో విజయ్ సరసన రష్మిక మందన్న నటిస్తుండగా, హాలీవుడ్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది.

సైరాబాను ఫస్ట్ లుక్ విడుదల

హీరో ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త తెలుగు చిత్రం 'సైరాబాను' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను నేడు, స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆఫీషియల్ గా రిలీజ్ చేశారు. ఈ సినిమాలో ఆది సాయికుమార్ సరసన 'మసూద' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న బాంధవి శ్రీధర్ హీరోయిన్‌గా నటిస్తోంది. హాస్య మూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత రాజేష్ దండా ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుండగా, ఈ చిత్రం ద్వారా ఫణి కృష్ణ సిరికి దర్శకుడిగా తెలుగు చిత్రసీమకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా విభిన్న సంస్కృతుల నేపథ్యంలో సాగే ఒక పవర్‌ఫుల్ అండ్ వైబ్రెంట్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోంది. ఔట్ అండ్ ఔట్ కామెడీ, ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా ఎలిమెంట్స్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర స్వరాలను అందిస్తున్నారు. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ మూవీకి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే చిత్ర యూనిట్ ప్రకటించనుంది. అయితే పోస్టర్‌లోని నేపథ్యం కథను మరింత ఆసక్తికరంగా మారుస్తోంది. ఒకవైపు హిందూ దేవాలయం, మరోవైపు ఇస్లామిక్ శైలిలో నిర్మించిన కట్టడం రెండు విభిన్న ప్రపంచాలను ఒకే ఫ్రేమ్‌లో నిలబెట్టినట్లుగా అనిపిస్తోంది. మధ్యలో ఎగురుతున్న తెల్ల పావురాలు శాంతి, ప్రేమకు ప్రతీకగా నిలుస్తూ పోస్టర్ లుక్ మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఈ సినిమాలో హీరో ఆది సాయికుమార్ పక్కా తెలుగు సాంప్రదాయాలు, పద్ధతులు ఉన్న కుటుంబానికి చెందిన యువకుడిగా నటిస్తున్నారు. అలాగే, హీరోయిన్ బాంధవి శ్రీధర్ ఆధునిక ఆలోచనలు ఉన్న ముస్లిం యువతి (సైరాబాను) పాత్రలో కనిపిస్తున్నారు. వేర్వేరు నేపథ్యాలు, ఆచారాలు ఉన్న ఈ ఇద్దరి మధ్య ప్రేమ ఎలా చిగురించింది, వారి ప్రేమను గెలిపించుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు పడ్డారు అనేదే ఈ సినిమా కథాంశంగా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది.



Edited, Printed, Published and Owned by NASREEN KHAN , Printed at M/s DATTASAI GRAPHICS :1-1-651/8, Gandhi Nagar, Hyderabad-500 080
Published from H.No.1-7-137, Flat 402, Vijaysai Apartments, Zamistanpur, Musheerabad, Hyderabad- 20, (Telangana) Editor:Nasreen Khan, Ph : 040-27602786, Cell : 965243981 .R.N.I.No.TELTEL/2013/51844